నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 5 ఏప్రిల్ 2025 పేజీలు 8



# దేశంలోనే నెంబర్ వన్‌గా పాఠశాల విద్య

- పాఠశాలల అభివృద్ధి కోసం మంత్రి లోకేష్ బాధ్యతలు
- వచ్చే విద్యా సంవత్సరం నుంచే తల్లికి వందనం
- అసిస్ట్ సంస్థ సహకారంతో 309 మంది విద్యార్థినులకు సైకిళ్లు అందజేత
- మిగతా పాఠశాలల్లో కూడా పంపిణీకి సన్నాహాలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి, మేజర్‌న్యూస్: వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే వారి తల్లులకు ఏడాదికి రూ.15 వేలు చొప్పున ప్రభుత్వం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ఏపిలో పాఠశాల విద్యను దేశంలో నెం. 1 స్థానంలో నిలిపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం 309 మంది విద్యార్థినులకు ఉచితంగా కొత్త సైకిళ్లను మంత్రి పంపిణీ చేశారు. చిలకలూరిపేటకు చెందిన అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సాయంతో సైకిళ్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ విద్యార్థినులకు

మిగతా 3లో

# ప్రకృతి వ్యవసాయం, డ్రోన్ వినియోగాన్ని ప్రోత్సహించాలి

### సాగు ఖర్చు తగ్గించి, ఉత్పత్తి పెంచేలా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో వ్యవసాయ, దాని అనుబంధ రంగాలపై దృష్టి సారించి ప్రతి రైతుకు ఖర్చు తగ్గించి, ఉత్పత్తి పెంచేలా తదనుగుణంగా అధిక ఆదాయం పొందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులతో సమావేశమై ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, దాని అనుబంధ శాఖల్లో వృద్ధి రేటు పెంచేలా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతుకు ఖర్చు తగ్గించి, ఉత్పత్తి పెంచేలా తదనుగుణంగా అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. రైతుల్లో కూడా ఈ విషయాలపై అవగాహనా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. డ్రోన్ వినియోగం ముందు డ్రోన్ వినియోగం తరువాత ఎంత పంట దిగుబడి వచ్చిందో వ్యవసాయ అధికారులు సమగ్రంగా పరిశీలన చేసి నివేదికలు రూపొందించాలని వ్యవసాయ శాఖ అధికారులను

మిగతా 3లో

రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ (ఏఎంసి) ఛైర్మన్ల నామినేటెడ్ పోస్టుల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఏడుగురిని వరించాయి. రాష్ట్ర వ్యాప్తంగా 38 వ్యవసాయ మార్కెట్ యార్డులకు ఛైర్మన్లను ప్రకటించగా వాటిలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఏడు యార్డులకు ఛైర్మన్లను కేటాయించింది. మిగిలిన వాటి జాబితా తర్వాత రానున్నారు. ఈ జాబితాలో మాత్రం పార్టీ సీనియర్లకు అధిష్టానం పెద్దపీట వేసింది. ఏఎంసి కుర్చీని కైవసం చేసుకున్న నేతలకు పార్టీ శ్రేణులు అభినందనలతో ముంచెత్తారు. ఆయా నియోజకవర్గ శాసన సభ్యులు, ఇన్‌చార్జ్‌లు వారికి అభినందనలు తెలియజేశారు.

# ఏఎంసి పీఠంపై 'ఏడుగురు'





దర్శి



పర్చూరు



చీరాల

- ఉమ్మడి ప్రకాశంలో ఏడుగురిని వరించిన వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ పదవులు
- రాష్ట్ర వ్యాప్తంగా ఏఎంసి ఛైర్మన్ల నామినేటెడ్ పోస్టుల జాబితా విడుదల
- జిల్లాలో పార్టీ సీనియర్లకు ప్రాధాన్యత, ముగ్గురు మహిళలకు అవకాశం
- నూతన ఛైర్మన్లకు అభినందనల వెల్లువ
- వచ్చే జాబితా కోసం ఆశావాహుల ఎదురుచూపులు



కనిగిరి



మద్దిపాడు



కంభం

సూర్యప్రతినిధి, ఒంగోలు



సంతమాగులూరు

ఎన్టీయే కూటమి ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ల ఎంపిక జాబితాను పరిశీలిస్తే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఏడు ఏఎంసిలకు ఛైర్మన్‌ను ప్రకటించింది. ఏడుగురు తెలుగుదేశం పార్టీకి చెందిన వారే. జాబితాను పరిశీలిస్తే... 1.దర్శి వ్యవసాయ - దర్శి - మార్కెట్ ఛైర్మన్‌గా దారం నాగవని (టిడిపి), 2. పర్చూరు - పర్చూరు - గుంజి వెంకట్రావు (టిడిపి), 3. చీరాల - చీరాల - కొత్తారపు జనార్ధన్‌రావు (టిడిపి), 4. సంతనూతలపాడు (ఎస్సీ) - మద్దిపాడు - మన్నం రాజేశ్వరి (టిడిపి), 5. గిద్దలూరు - కంభం -

మిగతా 3లో

# చంద్రబాబు నేతృత్వంలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రం



పర్చూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో నవ్యాంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ బలమైన కంచుకోటగా నిలిచిందన్నారు. కార్యకర్తలు, నేతల సమన్వయం కృషి వల్ల పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందన్నారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా



చంద్రబాబు అందించిన ఘనత కుప్పం నియోజకవర్గ ప్రజలదేనన్నారు. రాష్ట్రానికి రోజుకు 20 గంటలు పని చేసే సత్తా శక్తి ఉన్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమే పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి కుప్పం నియోజకవర్గంలో కంచుకోటగా ఉందని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలను కంచుకోటగా తయారు చేస్తామన్నారు. కుప్పం నియోజకవర్గం తిరుగులేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు

మిగతా 3లో

- దేశ రాజకీయాల్లో చంద్రబాబు పాత్ర కీలకం
- రోజుకు 20 గంటలకు పని చేసే ఏకైక సీఎం
- కుప్పం తెలుగుదేశం పార్టీకి కంచుకోట
- సీఎంగా చంద్రబాబును అందించిన ఘనత కుప్పం నేతలదే
- కుప్పం ముఖ్యనేతలతో ఎమ్మెల్యే ఏలూరి



## తిరునాళ్ళ మహోత్సవం

బాపట్ల, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయంలో వార్షికంగా జరిగేటువంటి తిరునాళ్ళ మహోత్సవ ములు ఏప్రిల్ 30 నుండి మే 4 వ తారీఖు వరకు అత్యంత వైభవోపేతముగా జరగాలని మే 5వ తారీకు సోమవారం శ్రీ అమ్మవారి పుట్టినరోజు మహో త్సవం జరపాలని అమ్మవారి ఆలయ తిరునాళ్ళకు సంబంధించిన ఐదు గ్రామాల ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా చందోలు, కుంచల వారిపాలెం, భవనం వారి పాలెం, సంగుపాలెం, కోడూరు గ్రామాల నుండి ఆయా గ్రామ పెద్దలు ఆలయంలో విచ్చేసి తమ తమ అభిప్రాయాలను ఆలయ అర్చకుల సమక్షంలో కార్యనిర్వహణాధి కారికి తెలియపరిచారు. ఈనెల 20 తారీఖున ఐదు గ్రామాల గ్రామ పెద్దలు సమావేశం కావాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించాలని జి. నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## పాఠశాల వార్షికోత్సవం



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసరి పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికో త్సవం పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహిం చారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యను ఉచితంగా అందించేందుకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని, తల్లిదండ్రులు సద్వినియోగం చేసికోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవాడ కృష్ణ అన్నారు. అనంతరం విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులందజేశారు. విద్యా సంవత్సరంలో అధిక రోజులు పాఠశాలకు హాజరైన విద్యార్థులకు ఉపాధ్యా యులు సమకూర్చిన ప్రోత్సాహక బహుమతులంద జేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ శివాజీ, సిఆర్‌పీ గణేష్, ఉపాధ్యాయులు తార, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలు



రేపల్లె, మేజర్‌న్యూస్: జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతున్నట్లు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు జనసైనికులు కష్టపడి పని చేయాలని కోరారు. జనసేన పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈనెల ఆరవ తేదీ ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో జెండా దిమ్మెల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని అంకమ్మ చెట్టు వద్ద నుండి మొదటి తొమ్మిది వార్డుల వరకు జెండా దిమ్మెలను ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కమతం సాంబశివరావు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, జనసేన పార్టీ నాయకులు చందు సాంబశివరావు పాల్గొంటారని తెలిపారు. అనంతరం కార్యక్రమం వివ రాలు తో కూడిన పోస్టర్ అవిష్కరించారు. జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మలిశెట్టి సాయి, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరికి కృషితో నాటుసారా నిర్మూలన: ప్రఖర్‌జైన్

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో నాటుసారా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అధికారులకు చెప్పారు. శుక్రవారం కలెక్టరేట్ లో నాటు సారా నిర్మూలన జిల్లా స్థాయి కోఆర్డినే షన్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో నాటుసారా తయారు చేసే గ్రామాలను గుర్తించాలన్నారు. జిల్లాలో నాటుసారా నిర్మూలనకు గ్రామస్థాయి, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు. ముందుగా గ్రామాలలో నాటుసారా నిర్మూలన పై ప్రజ లకు అవగా హన కల్పించాలన్నారు. నాటు సారా తయా రు చేయ డంలో మార్పులు రానట్లయితే గ్రామాలలో తయారీ దారుల పై దాడులు చేసి చర్యలు తీసుకోవాల న్నారు.



జిల్లాలో పోలీస్, ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ అధికా రులు సమన్వయముతో పనిచేసి నాటుసారా నిర్మూల నకు కృషి చేయాలని అన్నారు. సమావేశంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ వెంకటేశ్వర్‌రావు, జిల్లా పంచా యతీ అధికారి ప్రభాకర్, జిల్లా అటవీ శాఖ అధి కారి భీమయ్య, ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డులలో పారిశుద్ధ పనులు పర్యవేక్షించిన కమిషనర్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని పలు వార్డులలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాధ రెడ్డి శుక్రవారం పర్యటించారు. జి.బి.సి రోడ్డు ప్రధాన రహదారి వెంబడి పారిశుద్ధ్య పనులను స్వయంగా పర్యవే క్షించారు. వార్డుల నందు నిర్వహిస్తున్న పారిశుధ్యం గురించి శానిటరీ ఇన్స్పెక్టర్లతో మాట్లాడారు. పారిశుధ్య మెరుగుదలకు తీసుకోవలసిన అంశాలను చర్చించారు. దోమల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను గురించి వారికి కొన్ని సూచనలు చేశారు. సచివాలయ పారిశుద్ధ్య విభాగ కార్యదర్శులు ప్రతిరోజు తమ సచివాలయ పరిధి లో పారిశుధ్యం గురించి నేరుగా ప్రజలను అడిగి వివ రాలు తెలుసుకోవాలన్నారు. హోమ్ కంపోస్టింగ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.29 వ వార్డు



బెస్తపాలెం నందు త్రాగునీటి సరఫరా గురించి నేరుగా ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూర్యలంక రోడ్ లోని అన్న క్యాంటీన్ ను పరిశీలిం చారు. వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ యస్.యస్. ఆర్.కృష్ణా రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్. కరుణ, పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# గ్రామస్థాయి నుంచి సంఘాన్ని బలోపేతం చేయాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: గ్రామస్థాయి నుంచి సంఘాన్ని బలోపతం చేసి సంఘీయుల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొండపర్తి రాజశేఖర్ అన్నారు. పట్టణంలో విజయలక్ష్మి సినిమా హాలు దగ్గర గల ఎండి రామారావు షాపింగ్ కాంప్లెక్స్ నందు జరిగిన విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశానికి బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ( విశ్వకర్మ) సంఘం అధ్యక్షులు కొండపర్తి రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి సంఘాన్ని బలోపేతం చేసి. సంఘీయుల అభివృద్ధి సంక్షేమగా పయనిస్తూ సంఘ నిర్మాణ దశలో భాగంగా అద్దంకి నుండి బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ ( విశ్వకర్మ)సంఘ ప్రధాన కార్యదర్శిగా ఆళ్లగడ్డ వీర సుందరాచారి, గౌరవ సలహాదారులుగా గొల్లపాటి శ్రీనివాసచారి, ఉపాధ్య క్షులుగా కొండముది రమేష్, కార్యదర్శిగా గుండెమెడ



వెంకటేశ్వర్లను నియమిస్తూ ఉత్తర్వులు అందించ చడమైనది. ముందుగా అద్దంకి సంఘ నాయకులు జిల్లా అధ్యక్షులు కొండిపర్తి రాజశేఖర్ ని ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో స్థానిక సంఘ నాయకులు మరియు సంఘీయులు పాల్గొన్నారు.. తదుపరి పదవులు పొందిన వారిని అద్దంకి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొన్న పల్లి మల్లికార్జున బొప్పాడి వీరప్పయ్యచారి, వీరాచారి, కనకరత్నాచారి, మల్లవరపు విశ్వరపాచారి, ముత్తులూరి హరిబాబు, నాయకులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం

అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కాకాని పాలెం ప్రాథమిక పాఠశాల నందు జి.ఎస్.ఆర్ హ్యాండ్ రైటింగ్ అండ్ స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో శు క్రవారం ఉదయం చేతి వ్రాత పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం లలో ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు పట్టణ, మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు పది పాఠశాల నుండి 300 పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా ఉదయం 10 గంటల నుండి 11:00 గంటల వరకు సమయం కేటాయించడమైనది. ఈ కార్యక్రమంనకు జిఎస్ఆర్ హ్యాండ్ రైటింగ్ అండ్ స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ పోటీలలో తెలుగు విభాగం నుండి జూనియర్స్ అండ్ సీనియర్స్ లలో ఆరుగురిని, ఇంగ్లీష్ విభాగంలో జూనియర్స్ అండ్



సీనియర్స్ లలో ఆరుగొని మొత్తం 12 మందిని విజేతలుగా నిర్ణయించి వారికి షీల్డ్ తో పాటు ప్రశంస పత్రం లను పెద్దల చేతుల మీదుగా అందించారు.

**ఈ విజేతలలో ప్రత్యేకమైన అంశం......**

తెలుగులో మొదటి ప్రైజ్, ఇంగ్లీషు లోమొదటి ప్రైజ్ ను పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో ఒకటో తరగతి చదు వుతున్న తోడ శరణ్య విజేతగా నిలవడం పలువురిని ఆశ్చర్యపరిచినది. అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్య క్షులు మన్నం త్రిమూర్తులు, చక్రాయపాలెం హెచ్ఎం కోట శ్రీనివాసరావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, తదిత రులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

# మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా మత్తి అనురాధ

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గం రేపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు సతీమణి మత్తి అనురాధ నియమితులయ్యారు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది జనసేన ఆవిర్భావం నుండి పార్టీలో పనిచేస్తూ క్రియాశీలక పాత్ర పోషిస్తు న్నారు. పార్టీ అభివృద్ధికి అభ్యున్నతికి విశేషంగా పనిచే స్తూ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్ కు చేదోడు



వాదోడుగా ఉంటూ పార్టీ కార్యక్రమా ల్లో చురుకుగా పాల్గొం టూ పార్టీ అభి వృద్ధి బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నారు . ఇందుకు రాష్ట్ర పార్టీ అధిష్టాన వర్గం వీరు చేస్తున్న సేవలను గుర్తించి యార్డ్ చైర్మన్ గా నియమి స్తూ ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా అనురాధ ను టిడిపి జనసేన బిజెపి నాయకులు అభినందించారు..




## ఆలపాటి జన్మదినోత్సవంలో అభిమానుల కోలాహలం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల యం ఎల్ సి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ జన్మదిన వేడుకలలో మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొన్నారు.అదేవిధంగా వేమూరు నియోజక వర్గం లోని పలు గ్రామాల నుండి శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పుష్పగుచ్చాలతో ఆయనను సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ పరిచారు.ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమంలో చావలి గ్రామం నుండి ఉమ్మడి గుంటూరు జిల్లా తెలుగు రైతు మాజీ ఉపాధ్యక్షులు గోపాళం సుబ్బా రావు,చావలి గ్రామ పార్టీ అధ్యక్షులు పట్టెల దాశరధి, పార్టీ సీనియర్ నాయకులు,కొత్తపాలెం శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లంకోజ మల్లేశ్వరరావు,పార్టీ సీనియర్ నాయకులు గోపాళం రామ బసవ ప్రసాద్,కుంచే వెంకటేశ్వ రరావు,చావలి గ్రామపంచాయతీ మాజీ మెంబర్ పెరికల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేమూరులో బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుక



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: భారతదేశ మాజీ ఉప ప్రధాని, భారతరత్న డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సభ శనివారం సాయంత్రం ఐదు గంటలకు వేమూరు లో జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జరుగుతుందని బాబూ జగ్జీవన్ రామ్ యూత్ సభ్యులు పచ్చి గళ్ళ అనిల్,ఆరుమళ్ళ దేవరాజ్ లు తెలిపారు,శుక్రవారం వేమూరులో విలేకరులతో వారు మాట్లాడుతూ డాక్టర్ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సభ గ్రేస్ ఫౌండేషన్,బాబూ జగ్జీవన్ రామ్ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర జీఎస్టీ కమిషనర్ పులపాక ఆనంద కుమార్,మరియు గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఖై తేపల్లి షాలెం రాజు లు,ఇతర దళిత నాయకులు,మేధావులు పాల్గొం టారని తెలియజేశారు. కార్యక్రమానికి దళితులు, బాబు జగ్జీవన్ రామ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మిట్ట వంశీకృష్ణ దృష్టికి ఏరియా వైద్యశాల సమస్యలు




బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: భాజపా యువ మోర్చా అధ్యక్షుడు నాళం నరేష్ ఆధ్వర్యంలో బాపట్ల ఏరి యా వైద్యశాల లో సూపరిండెంట్ సిద్ధార్థ ను కలిసి వైద్యశాలలో రోగులకు కావలసిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మార్చురీ లాకర్స్ గదులు, బాక్సుల కొరత, ఉందని ఆయన తెలిపారు. శుక్రవారం విజయవాడలో బీజేపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీవైఎం అధ్యక్షుడు మిట్ట వంశీకృష్ణ ను కలిసి సన్మానించారు. అనంతరం బాపట్ల ఏరియా వైద్యశాలకు నిధుల కొరత ఉందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకువెళ్లాలని ఆయనను కోరారు. కార్యక్రమంలో యువ మోర్చా సభ్యులు బొమ్మిశెట్టి ప్రసాద్, ఇమ్మడిశెట్టి ప్రసాద్, రాము, మారం మణి, బాలాజీ, సుజిత్, సూర్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధికి సహకారం: మంత్రి గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ: గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బల్లికురవ మండలం వేమవరం పంచాయితీ పరిధిలో తెదేపా సీనియర్ నాయకులు మల్లినేడి గోవిందరావు నూతనంగా నిర్మించిన హరి బాలాజీ గ్రానైట్‌ను శుక్రవారం గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సంసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో గ్రానైట్ అనుబంధ సంస్థలు పెరిగాయని అన్నారు. గ్రానైట్ పరిశ్రమ పురోగతి సాధించడం వల్ల ఎక్కువ మందికి ఉపాధి కలుగుతుందన్నారు.చట్ట పరిధిలో వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలని పరిశ్రమ యాజమాన్యాలను ఆయన కోరారు.




## దేశంలోనే నెంబర్ వన్‌గా పాఠశాల విద్య

**మొదటి పేజీ తరువాయి** ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయడం ద్వారా వారికి చదువుల వైపు ప్రోత్సాహించినట్లవుతుందన్నారు. వివిధ కారణాల వల్ల పాఠశాల విద్యకు దూరమయ్యే బాలికల సంఖ్య కూడా తగ్గే అవకాశం ఉందన్నారు. గతంలో ఇదే పాఠశాలలో 224 మంది విద్యార్థినులకు సైకిళ్లు అందజేసామని చెప్పిన మంత్రి విద్యార్థులకు ఇచ్చిన మాట మేరకు అందరికీ సైకిల్స్ పంపిణీ చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ ప్రతినిధులతో పాటు జడ్పీ సీఈవో చిరంజీవి, ఎంపీడీవో బి.సింగయ్య, ఎంఈఓ బి.సుధాకర్ రావు, 11,12 వార్డ్ కౌన్సిలర్లు రంగిశెట్టి సుభాషిని, అత్తులూరి రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని శేషంవారి పాలెంలో టిడిపి నాయకులు పల్లపాటి శ్రీనివాసరావు రవణ కుమార్తె వెంకట అనూష ఓణీల బహుకరణలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు పాల్గొన్నారు. పెద్దఉళ్ళగల్లులో విజయశ్రీ పెట్రోల్ బంక్‌ను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి యువ నాయకులు దారం సుబ్బారావు, సానే సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ అంకయ్య మండల పార్టీ అధ్యక్షులు కూర పాటి శ్రీను, మాజీ అధ్యక్షులు సోమే పల్లి శ్రీను, గ్రామ టిడిపి నాయకులు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.





## ఉద్యాన పంటల ఎగుమతులకు తీసుకుంటున్న చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉద్యాన పంటల ఎగుమతులకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. గత 5 సంవత్సరాలలో దేశం నుండి ఎగుమతి చేసిన ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకున్న ప్రధాన ఉద్యాన పంటలు, వాటి ఉత్పత్తుల పరిమాణం, విలువ, ప్రధాన దేశాల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద వివరణ ఇచ్చారు. మొత్తం వ్యవసాయ ఎగుమతులు రికార్డులను ప్రభుత్వం నిర్వహిస్తుందని, రాష్ట్రాల కోడ్లు ఆధారంగా ఎగుమతి దారులు ఇచ్చిన బిల్లుల ఆధారంగా రాష్ట్రాల ఎగుమతి లెక్కలు ఉండుటచే రాష్ట్రాల వ్యవసాయ సరుకుల ఎగుమతుల వివరాలు అందుబాటులో లేవని తెలిపారు. 2019-20 నుండి 2023-24 వరకు 9,467.73 యు.ఎస్.మిలియన్ డాలర్ల విలువ గల 2,27,038 టన్నులు ప్రధాన ఉద్యాన పంటలైన పండ్లు, కూరగాయలు, విత్తనాలు, పూలు మన దేశం నుండి ఇతర దేశాలకు ఎగుమతి జరుగగా, అదేకాలంలో 12,835.93 యు.ఎస్.మిలియన్ డాలర్ల విలువ గల 1,55,706 టన్నులు దిగుమతి జరిగిందని తెలిపారు. యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, నేపాల్, మలేషియా మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాలకు మన దేశం నుండి ప్రధాన ఉద్యాన పంటలు ఎగుమతి జరుగగా, అదేకాలంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఆఫ్ గనిస్తాన్, యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్, ఇరాన్, చిలీ, ఇరాక్ దేశాల నుండి మన దేశానికి దిగుమతి జరిగిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## రైతులు నష్టపోకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలి

**మొదటి పేజీ తరువాయి** ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, గ్రామస్థాయిలో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జిల్లాలో ఉద్యాన పంటల అభివృద్ధికి మంచి అవకాశం ఉందని, అందుకనుగుణంగా ఉద్యాన శాఖ అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొటెన్షియల్ ఏరియాను గుర్తించి ఉద్యాన పంటల అభివృద్ధిపై రైతులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సుక్ష్మ సేద్యం విధానాన్ని మరింతగా ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, పశు సంవర్ధక శాఖ జెడి డా. బేబి రాణి, అర్టికల్చర్ అధికారి గోపి చంద్, ఏపీ ఎంబిపి పిడి రమణ, ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నేతృత్వంలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రం

**మొదటి పేజీ తరువాయి** చంద్రబాబు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాంబశివరావు ప్రధాన అంశాలు సూచించారు. చంద్రబాబు నాయుడు అంకితభావం, ప్రజాప్రేమ, కృషి అన్నీ ఈ తొమ్మిది నెలల పాటు జరిగిన మహత్తర పాదయాత్రలో స్పష్టంగా కనిపించాయి. 9 నెలలు 75,000 కిలోమీటర్ల మేర రాష్ట్రమంతా కాలినడకన ప్రయాణం, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారికి మార్గదర్శనం ఇవ్వడం. చంద్రబాబు నాయుడు బాగా కష్టపడతారు. మనం రోజుకి 8 గంటలే పని చేస్తాం. వయసు 60 ఏళ్ళు దాటినా, రోజుకు 24 గంటల్లో కేవలం 3-4 గంటలే నిద్రించి, మిగిలిన సమయాన్ని ప్రజలతో గడపడం. ఎండ, వానా పట్టించుకోకుండా నిరంతరాయంగా పాదయాత్ర, భవిష్యత్ తరాలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రతి ప్రాంతాన్ని సందర్శించి నేరుగా సమస్యలు వినడం. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించడం. చంద్రబాబు నేతృత్వం కింద రాష్ట్రాభివృద్ధికి దారి చూపే ఈ పాదయాత్ర, ప్రజలతో ఆయన బంధాన్ని చూపించే చిరస్థాయి గుర్తుగా నిలిచిపోతుంది. పార్టీ పునర్నిర్మాణంలో కార్యకర్తల పాత్ర - జెండా, అభిప్రాయాలను ప్రజల్లో మరింత విస్తృతంగా వ్యాపింపజేయాలని సూచించారు. ప్రజలకు నిజమైన అభివృద్ధి ఎవరు చేయగలరో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నూతన వ్యూహాలతో ముందుకు సాగడం- పార్టీ భవిష్యత్తు ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి కార్యకర్త కూడా కృషి చేయాలని సూచించారు. కుప్పంలో టీడీపీకి తిరుగులేదని ధీమా - స్థానికంగా టీడీపీ బలోపేతానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అనేక ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పార్టీ తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఏఎంసి పీఠంపై 'ఏడుగురు'

**మొదటి పేజీ తరువాయి** పున్నూరు భూపాల్‌రెడ్డి (టిడిపి), 6. అద్దంకి - సంతమాగులూరు- తేల్లప్రోలు రమేష్ (టిడిపి), 7. కనిగిరి - కనిగిరి - యరవ రమాదేవి (టిడిపి)ను నియమించారు. నూతనంగా నియమితులైన ఏఎంసి ఛైర్మన్లను ఆయా నియోజకవర్గ శాసన సభ్యులు, ఇన్‌చార్జ్, శ్రేణులు అభినందనలతో ముంచెత్తారు.

### దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా దారం నాగవేణి

దర్శి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కాపు సామాజిక వర్గానికి చెందిన దారం సుబ్బారావు సతీమణి దర్శి మున్సిపల్ టిడిపి మహిళా 19వ వార్డ్ కౌన్సిలర్‌గా పనిచేస్తున్న దారం నాగవేణిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నాగవేణి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబుకి, జిల్లా మంత్రులు బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు , దర్శి నగర పంచాయితీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య కి, నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఇతర నాయకులు తన శ్రేయోభిలాషులందరికీ పేరుపేరునా నాగవేణి కృతజ్ఞతలు తెలిపారు.

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని సన్మానించిన నాగవేణి

దారం నాగవేణి రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ లక్ష్యాలను రైతులకు చేరేందుకు నాగవేణి ముందు ఉండాలన్నారు. అధికారులతో పాలకవర్గంతో సమన్వయంతో రైతుల పక్షాన నిలబడి మన కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని డాక్టర్ లక్ష్మి ఆకాంక్షించారు.

### పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గుంజి వెంకట్రావు

పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా పావులూరుకు చెందిన ఇంకొల్లు మాజీ జడ్పిటిసి సభ్యులు గుంజి వెంకట్రావు నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి గుంజి వెంకట్రావుకు శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాతల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అన్నదాతల అభ్యున్నతికి అనునిత్యం బాసటగా నిలవాలని సూచించారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ లక్ష్యాలు రైతుల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంట ఉత్పత్తులను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### కనిగిరి ఏఎంసీ చైర్మన్‌గా యారవ రమాశ్రీనివాస్

కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గా యారవ రమా శ్రీనివాస్ నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాపితంగా పలు ఏఎంసీ లకు చైర్మన్ లను నామినేట్ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులను జారీ చేసింది. తెలుగుదేశం పార్టీకి విశేష సేవలందించిన యరవ రమా శ్రీనివాస్ కు కూటమి ప్రభుత్వంలో సముచిత స్థానం దక్కింది.

### రైతులకు సేవ చేస్తా: చైర్మన్ యారవ రమా శ్రీనివాస్

కనిగిరి ఏఎంసీ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించడం ఆనందంగా ఉంది. రైతులకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించినట్లుగా భావిస్తున్నాను. తనపై నమ్మకం ఉంచి పదవి రావటానికి కృషిచేసిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మా నాయకుల సూచనలు, సలహాలతో వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా. నియోజకవర్గ పరిధిలోని రైతులందరికీ మరింత ప్రయోజనకరంగా ఏఎంసీని తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తా. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాస్ తెలిపారు.

### చీరాల మార్కెట్ యార్డు చైర్మన్‌గా కొతావరపు జనార్ధన్

చీరాల ఎంతోమంది ఆశతో ఎదురుచూసిన చీరాల ఏఎంసి చైర్మన్ పీఠం చివరికి చేనేతలకు దక్కింది. చీరాల టిడిపిలో కష్టకాలంలో క్రియాశీలకంగా పనిచేసిన చేనేత వర్గానికి చెందిన కొతావరపు జనార్ధన్‌కు ఏఎంసీ చైర్మన్ పదవి ప్రకటించారు. గతంలో కొత్తపేట ఉపసర్పంచిగా పనిచేసిన జనార్ధన్ ప్రస్తుతం బాపట్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో కష్టపడి పనిచేసి చీరాలలో టీడీపీ ఎమ్మెల్యే మాలకొండయ్య గెలుపులో తమ మార్కును చూపించారు. ఈ నేపథ్యంలో కొతవరపు జనార్ధనకు ఏఎంసి ప్రకటించడంపై చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య తో పాటు కూటమి నేతలు, శ్రేయోభిలాషులు, మిత్రులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

### మద్దిపాడు ఏఎంసీ చైర్మన్‌గా మన్నం రాజేశ్వరి

మద్దిపాడు ఏఎంసీ చైర్మన్‌గా మన్నం రాజేశ్వరిని నియమించారు. చీమకుర్తి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మన్నం ప్రసాదు సతీమణి మన్నం రాజేశ్వరిని నియమించారు. మహిళా రిజర్వేషనులో భాగంగా మద్దిపాడు ఏఎంసీ చైర్మన్‌గా మన్నం రాజేశ్వరి నియమించడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి సీనియర్ నాయకులు మన్నం ప్రసాదు సుమారు 25 ఏళ్లకుపైగా టీడీపీ పార్టీకి ఎనలేని కృషి చేస్తున్నారు. పార్టీ కష్ట సమయంలో ఉన్నప్పుడు గ్రామాలలో తిరిగి పార్టీ కోసం కృషి చేసిన మన్నం ప్రసాదు సతీమణి మన్నం రాజేశ్వరి కి మద్దిపాడు ఏఎంసి చైర్మన్ పదవి దక్కింది. పదవి రావడానికి కృషి చేసిన పార్టీ నాయకత్వానికి, స్థానిక ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్‌కి మన్నం ప్రసాదు కృతజ్ఞతలు తెలియజేశారు.

### కంభం ఏఎంసి చైర్మన్‌గా పున్నూరు భూపాల్‌రెడ్డి

కంభం వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా పున్నూరు భూపాల్‌రెడ్డిని నియమితులైయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నామినేటెడ్ పోస్టుల్లో తెలుగు దేశం పార్టీకి చెందిన భూపాల్‌రెడ్డిని కేటాయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏఎంసి ఛైర్మన్‌గా నియమితులైన భూపాల్‌రెడ్డికి శాసనస సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు.

### సంతమాగులూరు ఏఎంసి ఛైర్మన్‌గా తేల్లప్రోలు రమేష్

సంతమాగులూరు ఏఎంసి ఛైర్మన్‌గా తేల్లప్రోలు రమేష్ నియమితులైయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఏఎంసి ఛైర్మన్ల నామినేటెడ్ పోస్టుల్లో ఛైర్మన్ పీఠం తెలుగు దేశం పార్టీకి చెందిన రమేష్‌ను వరించింది. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన తేల్లప్రోలు రమేష్‌కు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందనలు తెలియజేశారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్: ఎమ్మెల్యే ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రజలకు గ్రామాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించినట్లు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ ఆవరణలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలుగ్రామాల నుండి ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం వివిధ సమస్యలకు సంభందించి 101 అర్జీలు వచ్చినట్లు సుమారు 80పైగా రెవెన్యూ సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేసినట్లు ఎంపిడిఒ ఎల్.బ్రహ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలో అధికారులు ప్రజలు సమస్యల పరిష్కారానికి అర్జీలు ఇచ్చినపుడు బాధ్యతగా పరిశీలించి వీలున్నంత వరకు పరిష్కరించడానికి కృషిచేయాలని అదేవిధంగా ప్రజలను తమ చుట్టూ పదేపదే తిప్పించుకోవడం మంచిపద్ధతి



కాదని పద్ధతులు మార్చుకోవాలని లేనిపక్షంలో కఠినచర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ప్రత్యక్షంగా ప్రజాసమస్యలను తెలుసుకునేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు తమసమస్యలపై ఆధార్ కార్డు జతచేసి అర్జీలు ఇవ్వాలని సంభందిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా వచ్చిన 101 అర్జీలలో రెవెన్యూపరంగా 80 అర్జీలు భూసమస్యలపై రావడంపట్ల ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులు సిబ్బందిపై అసహనం వ్యక్తంచేసి పద్ధతులు మార్చుకోండి లేదంటే బదిలీపై వెళ్ళండి అని ప్రజలను రైతులను తిప్పించుకోవడం మంచిపద్ధతి కాదని ఇష్టారాజ్యంగా అక్రమంగా భూములు ఒకరిపేరు మీద ఉన్న భూములు మరొకరిపై ప్రలోభాలకు పాల్పడి రైతులకు అన్యాయం చేయడం నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిదికాదని జవాబుదారీతనంగా ప్రజలకు సమస్యలు పరిష్కరించి సేవలు అందించి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మండల ప్రత్యేక అధికారి కె.శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ ఎల్.బ్రహ్మయ్య, డిప్యూటీ తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య, పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నిర్వహించారు. అక్కడికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 89 మంది లబ్ధిదారులకు రూ.1.38 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి గొట్టిపాటి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా... కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అదే విధంగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వెల్లడించారు. సీఎం సహాయ నిధి ద్వారా చంద్రబాబు ఎంతో మందికి అండగా నిలుస్తున్నారని మంత్రి గొట్టిపాటి తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రికి వినతిపత్రం అందజేసిన వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: రోడ్లు, భవన నిర్మాణ శాఖ, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల మంత్రి, నంద్యాల జిల్లా బనగానపల్లె శాసనసభ్యులు బొబ్బల చిన్నోళ్ల జనార్దన్ రెడ్డి ని రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బాపట్ల నియోజకవర్గంలో పలు రోడ్లు వేడల్పు, అభివృద్ధి పై వినతి పత్రం అందజేశారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. వినతి పత్రంలో పొందుపరిచిన వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల నుండి పర్చూరు రోడ్డు,చందోలు నుండి తెనాలి రోడ్డు, కర్లపాలెం నుండి గణపవరం వయా పెద్దపులు గువారిపాలెం రోడ్డు,చందోలు వంతెన నుండి నిజాంపట్నం రోడ్డు, భవనంవారి పాలెం నుండి ఖాజీపాలెం వయా దమ్మన్నవారి పాలెం.

## వేమూరు ఏఎంసి చైర్మన్‌గా గొట్టిపాటి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అమృతలూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకురాలు గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి నియమి తులయ్యారు.ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన రెండో జాబితాలో వేమూరు యార్డ్ చైర్మన్ గా గొట్టిపాటి పేరు ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాలకవర్గ సభ్యుల నియామకంతో కలిగిన జాబి తాను అధిష్టానానికి అందించారు. ఎట్టకేలకు రెండో జాబితాలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పేరు ఖరారు కావడంతో టిడిపి నేతల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. గొట్టిపాటికి పదవి రావడం పట్ల గొట్టిపాటి అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధికి సహకారం



బల్లికురవ, మేజర్‌న్యూస్: గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తా మని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బల్లికురవ మండలం లోని వేమవరం పంచాయితీ పరిధిలో తెదేపా సీనియర్ నాయకులు మల్లినీడి గోవిందరావు నూతనంగా నిర్మించిన హరి బాలాజీ గ్రానైట్ ను శుక్రవారం గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సంసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో గ్రానైట్ అనుబంధ సంస్థలు పెరిగాయని అన్నారు. గ్రానైట్ పరిశ్రమ పురోగతి సాధించడం వల్ల ఎక్కువ మందికి ఉపాధి కలుగుతుందన్నారు.

# చలివేంద్రాలను ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో నగర పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన చలివేంద్రాలను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ముందస్తుగా సాగర్ నీటి ద్వారా జలాశయాలు నింపడం, చెరువులు నింపడం వంటి చర్యలు పూర్తి చేయగలిగామన్నారు. మన నియోజకవర్గంలో కొన్ని గ్రామాలలో బోర్లు కొన్ని అడుగంటి తాగునీటి సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా అధిగమించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నామన్నారు. అవసరమైతే వాటర్ ట్యాంకులు ద్వారా కూడా నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మున్సిపల్, అధికారులతో రానున్న వేసవిలో తాగునీటి సమస్యను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఇందుకు అవసరమైతే ప్రభుత్వ



నిధులు కూడా వెచ్చించి తాగునీటి సమస్యను ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. దర్శి నియోజకవర్గంలో రానున్న వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, వార్డు కౌన్సిలర్లు , నియోజకవర్గంలోని వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు, మహిళలు, దర్శి పట్టణ నాయకులు దారం సుబ్బారావు, వాసు, మహిళలు, క్లస్టర్ నారపుశెట్టి మధు, సంగా తిరుపతి రావు, జూపల్లికోటేశ్వరరావు, వి. సి. రెడ్డి, గుర్రం బాల కృష్ణ, సానే సుబ్బు, అంబటి గోవిందా రెడ్డి యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జీలు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## తిరుమలశెట్టికి మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు



అద్దంకి, మేజర్‌న్యూస్: రాజమండ్రిలో సాంస్కృతిక శాఖ మంత్రి తేజస్వి నిర్వహించినటువంటి అమరావతి చిత్రకళ వీధిలో ముప్పవరం గ్రామస్తులు చిత్రకారులు తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయనను పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రశంసా పత్రం తో అభినందించారు.

## ఆలపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: తెనాలి పట్టణం చెంచుపేట అగ్రికల్చర్ యార్డ్‌లో జరుగుతున్న ఆలపాటి శివరామ కృష్ణయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలలో పాల్గొని ఉమ్మడి కృష్ణ - గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.

# మైనార్టీలను మోసగించిన చంద్రబాబు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి మైనార్టీలను తీవ్రంగా మోసం చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు విమర్శించారు, శుక్రవారం వేమూరులో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు మైనార్టీలకు అండగా ఉంటానని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకున్న చంద్రబాబు నాయుడు పార్లమెంటులో మైనార్టీలకు వ్యతిరేకంగా రూపొందించిన వక్ఫ్ బోర్డు బిల్లుకు పార్లమెంట్లో మద్దతునిచ్చారన్నారు.దేశంలో బిజెపి ప్రభుత్వం మైనార్టీలను అణగదొక్కే రీతిలో చట్టాలు చేసుకుంటూ పోతుందని దానికి తందానా అంటూ తెలుగుదేశం పార్టీ కూడా మైనార్టీలను మోసగించి మద్దతునిస్తున్న దన్నారు. చంద్రబాబు నాయుడు రెండు నాలుకల ధోరణిని మైనార్టీలు అర్థం చేసుకోలేక గత ఎన్నికల్లో మద్దతునిచ్చారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి మైనార్టీలకు అండగా ఉంటూ వక్ఫ్ బోర్డ్ బిల్లును ఎట్టి పరిస్థితుల్లో సమర్థించబోమని చెప్పిన విధానాన్ని గుర్తు చేశారు.టిడిపి అధినేత చంద్రబాబుకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే అలవాటు ఎన్నడూ లేదని అశోక్ బాబు విమర్శించారు.ఇటువంటి వైఖరి,విధానాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకు టమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అశోక్ బాబు హెచ్చరించారు.

# ముస్లింలను వంచించిన జగన్‌రెడ్డి: ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మాట తప్పడం మడమ తిప్పడం జగన్ పేటెంట్.ఇది జగమెరిగిన సత్య మని,రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో నా మైనారిటీలు,నాముస్లింలని పదే పదే చెప్పి వాళ్ళ ఓట్లు దండుకొని అందలమెక్కారన్నారు.నేడు మళ్ళీ వారి ఓట్ల కోసం జగన్ రెడ్డి రకరకాల నాటకాలు ఆడుతున్నాడన్నారు. పార్లమెంట్ సాక్షిగా ముస్లింలకు జగన్ ద్రోహం చేశాడని,ముస్లిం సమాజానికి సంబంధించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ పార్లమెంట్ సాక్షిగా డబుల్ గేమ్ ఆడుతుందన్నారు.ఈ విషయం



పార్లమెంట్ సాక్షిగా బట్టబయలైందని మోడీ అరెస్టు చేయిస్తాడేమో నని ఒకపక్క భయం.ముస్లిం మైనార్టీలో ఓట్లు ఎక్కడ పోతాయే నని ఇంకో రకమైన భయం చూపిస్తున్నది అన్నారు. పార్లమెంట్ లో వక్ఫ్ సవరణ బిల్లుకి వైసీపీ వ్యతిరేకం అని చెప్పాడు.లోక్ సభలో వ్యతిరేకంగా ఓటు వేశారు. రాజ్యసభకు వచ్చేసరికి అనుకూలంగా ఓటు చేసి ఓటింగ్ అయిపోయిన తర్వాత పార్టీ నుంచి విప్ జారీ చేశారు. పార్లమెంటు చరిత్రలో ఇప్పటివరకు ఓటింగ్ అయిన తర్వాత విప్ జారీ చేసిన సంఘటనలు గాని,జారీ చేసిన పార్టీలు గాని లేవు.ముస్లింల విషయంలో జగన్ ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడ్డాడని ఆయన విమర్శించారు.ఇంతటి మోసానికి జగన్ తెగబడ్డాడని. జగన్ చేసిన మోసం దేశమంతా చూస్తోందన్నారు. నేషనల్ మీడియా కోడై కూస్తోందని జగన్ సూచనల తో రాజ్యసభలో వైసీపీ ఎంపీలు వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ఓటు వేశారని ఆయన తెలిపారు.

## కాసును అభినందించిన ఆముదాలవలస ఎమ్మెల్యే రవికుమార్



పొదిలి, మేజర్‌న్యూస్: ఇటీవల అమెరికాలో జరిగిన తానా సమావేశాలకు హాజరైన ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను అమెరికాలోని ఆయన వివాహానికి రావాలని ప్రముఖ పారిశ్రామికవేత్త,కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాసు వెంకటేశ్వర్ రెడ్డి ఆహ్వానించారు. ఆయన ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కూన రవికుమార్ అమెరికాలోని కాసు వెంకటేశ్వర నివాసానికి వెళ్లారు. ఆయనను కాసు వెంకటేశ్వర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. కాసు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ట్రస్టు ద్వారా పేద ప్రజలకు సేవ చేయడంతో పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. తన ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు కాసు వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో డా.మద్దాళికి స్థానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: డాక్టర్. మద్దాళి మాధవరావు మరో అరుదైన ఘనతను సాధించారు. ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లండన్ నుండి ధ్రువీకరణ పత్రాన్ని డాక్టర్ మద్దాళి మాధవరావు అందుకున్నారు. ఈ దృవీకరణ పత్రాన్ని చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య చేతుల మీదుగా శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్. మద్దాళి మాధవరావు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య మాట్లాడుతూ లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌ను డాక్టర్. మద్దాలిళి మాధవరావు అందుకోవడం ద్వారా ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆధ్యాత్మిక కళా రంగం, ధర్మ పరిరక్షణ అలాగే మానవీయ విలువలు సామాజిక సేవ ఇతరత్రా రంగాలలో డాక్టర్. మద్దాళి మాధవరావు చేస్తున్న కృషికి నిదర్శనంగా లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్. మద్దాళి మాధవరావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని డాక్టర్. మద్దాళి మాధవరావు పేర్కొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యం వీడండి

- బాధ్యతగా పని చేయండి
- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి
- మండల పరిషత్ నిధులపై వివరణ అడిగిన వెంగయ్య





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అధికారులు, సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం విడనాడి విధులను భాద్యతగా నిర్వహించి ప్రజాసమస్యలు పరిష్కరించాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినది. ఈసందర్భంగా ముందుగా మండల పరిషత్ విపక్ష సభ్యుడు, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య మాట్లాడుతూ మండల పరిషత్ నిధుల నుండి పనిచేయకుండా బినామీల పేర్లతో బిల్లులు మంజూరు చేశారని మండల పరిషత్ నిధుల వివరాలు తెలపాలని కోరగా ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంపిటిసి సభ్యుల అనుమతితో పనులకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కల్పించుకుని మండలంలో పనిచేయకుండా యం.బుక్‌లు చేయడం ఏమిటని అదేవిధంగా సభ్యులకు తెలియకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం ప్రభుత్వ ప్రజల సొమ్ము అని పూర్తి విచారణ చేసి నివేదిక ఇవ్వాలని సంబందిత అధికారులకు సూచించారు.అనంతరం ఎంపిటిసి వెంగయ్య మాట్లాడుతూ మండలంలో రేగులచెలక, చెర్లోపల్లి గ్రామాలలో పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్నట్లు, చెర్లోపల్లి గ్రామానికి గతంలో టిడిపి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రభవనం మంజూరు చేసినా టిడిపి సర్పంచ్ అని పనులు ప్రారంభించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు చెన్నపునాయుని పల్లె పాఠశాల దగ్గర రహదారులు నిర్మించినట్లు బిల్లులు చెల్లించారని ఉప్పలపాడు కుంటపనుల కింద అక్రమంగా బిల్లు చెల్లించారని సమావేశం దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే సంబందిత అధికారులను ప్రశ్నించగా అధికారులు వివరణ ఇచ్చారు. వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,టిడిపినేత చెరుకుపల్లె వెంకటరెడ్డి, సర్పంచ్ ప్రవీణ్ ఉప్పలపాడుకు హైస్కూలు మంజూరు చేయాలని, రంగ నాయునిపల్లె కాలనీల సమస్య, ఎస్టీ కాలనీకి కరెంటు స్తంభాలు, తాగు నీరు సమస్య ఉన్నట్లు తీసుకురాగా పరిశీలించి పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. చెన్నపు నాయునిపల్లె సచివాలయ భవనం అసంపూర్తిగా ఉన్నట్లు పూర్తిచేయాలని జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటిగోపి కోరగా అధికారులు వివరణ ఇవ్వగా త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిపికి ఎమ్మెల్యే సూచించారు. ఏ.కొత్తపల్లి, వెంగనగుంట, అనికాళ్లపల్లె సర్పంచులు ముప్పాళ్ల శ్యామల, మద్దిశెట్టి శైలజ నరసింహ, రాధాకృష్ణారెడ్డి తమపంచాయితీల సమస్యలు వివరించగా పరిశీలించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ 50శాతం రాయితీపై పచ్చిరొట్ట ఎరువులు, వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వం అందిస్తుందని కందుల కొనుగోలును రేపటి నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రమైన సిఎస్ పురంలో సులాబ్ కాంప్లెక్స్, మరుగుదొడ్ల నిర్మాణానికి 30లక్షల రూపాయలు మంజూరు అయినట్లు ఆర్ డబ్ల్యు ఎస్ అధికారి తెలిపారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానని అందుకు అవసరమైన నిధులను ప్రత్యేకంగా మంజూరు చేస్తానని తెలుపగా ఎమ్మెల్యే సహా సభ్యులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో అధికారులు విధులపట్ల నిర్లక్ష్యం విడనాడి అంకితభావంతో బాధ్యతగా జవాబుదారీతనంగా పనిచేయాలని ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎంపిటిసిలు, సర్పంచులు తమగ్రామానికి సంభందించి ప్రజా సమస్యలపై లిఖితపూర్వకంగా వినతిపత్రం ఇచ్చి రశీదు పొందాలని అధికారులు పనిచేయకుంటే తనదృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఎంపిపి మూడమంచు వెంక టేశ్వర్లు, డిఎల్ డిఓ కె.శ్రీనివాసరెడ్డి, పి.ఆర్.డి.ఇ, ఎంపిడిఒ బ్రహ్మయ్య, డిటి పి.వెంకటేశ్వర్లు, మండల టిడిపి అధ్యక్షుడు, ఎంపిటిసి డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, వైస్ ఎంపిపిలు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన, షీప్ సొసైటీ చైర్మన్ తోడేటిగోపి, ఎంపిటిసిలు మితి కేల ప్రభావతి, యం.రాములమ్మ, మన్నేపల్లి వెంకటసుబ్బమ్మ, పి.లలిత, బి.తిరుపతిరెడ్డి, తిరపతయ్య, తిరిపాలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- దళారీ వ్యవస్థ నిర్మూలనకే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు
- రైతులకు అన్యాయం జరిగితే సహించిది లేదు
- పసుపుగల్లులో కందుల కొనుగోలు కేంద్ర్రాన్ని ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దేశానికి అన్నం పెట్టె అన్నదాత నష్టపోకూడదని, అందుకే మార్క్ ఫెడ్ ద్వారా కందులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పిస్తున్నట్లు దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని పసుపుగల్లు గ్రామంలో శుక్రవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం నందు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే ఈ కొనుగోలు కేంద్రాల లక్ష్యమని, వీటిని రైతులు సక్రమంగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. అయితే ఈ కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. తూకాలలో మోసాలు, రైతులు పండించిన పంటలకు కొనుగోలు ధరలలో తేడాలు లేకుండా రైతులకు న్యాయం చేయాలని ఆమె స్పష్టం చేశారు. రైతుల నుండి ఫిర్యాదులు అందితే, వెంటనే ఆ ఏజెన్సీని రద్దుచేసి మరో ఏజెన్సీకి అప్పగించడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీలు, విజిలెన్స్ అధికారులు నిరంతరం రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం పాటుపడాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, దారం సుబ్బారావు, పసుపుగళ్ళ టిడిపి నాయకులు వరగాని పోలు, గ్రామపార్టీ అధ్యక్షులు పందుగుల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇందూరి పిచ్చిరెడ్డి, సర్పంచ్‌లు గజ్జెల సుబ్బారెడ్డి, కూరపాటి నారాయణ స్వామి, మాజీ సర్పంచ్‌లు బద్రి గోపాల్‌రెడ్డి, చావా బ్రాహ్మయ్య, జిల్లెల ముడి చౌదరి మానం నరసింహారావు, లాయర్ రంగా, డీసీ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సందడి సుబ్బారావు, నీటి సంఘము అధ్యక్షులు పరిపూర్ణ, ముప్పాళ కోటేశ్వరరావు వివిద హెూదాల్లో ఉన్న టిడిపి నాయకులు క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం వక్ఫ్‌బోర్డు స్థలాల ఆక్రమణలపై డిప్యూటీ కలెక్టర్ పరిశీలన



పొదిలి, మేజర్ న్యూస్: ముస్లిం వక్స్ బోర్డు స్థలాల ఆక్రమణపై శుక్రవారం డిప్యూటీ కలెక్టర్ పార్ధసారథి పరిశీలించారు. అధికారులు ఎవరు అందుబాటులో లేకపోవడంతో రికార్డులు పరిశీలించి వెళ్లారు. వక్స్ బోర్డ్ స్థలాలు ఆక్రమణకు గురి అని వాటిని పరిరక్షించాలని బోర్డు ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు, సభ్యుల వినతి మేరకు పరిశీలించడానికి వచ్చినట్లు డిప్యూటీ కలెక్టర్ పార్ధసారథి తెలిపారు. త్వరలో మున్సిపల్ రెవిన్యూ ,పోలీస్,వక్స్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి భూములు అన్యాక్రాంతం కాకుండా అడ్డుకుంటామని చెప్పారు. ఎవరైనా వక్స్ బోర్డు భూములు ఆక్రమించి లావాదేవీలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డి.టి సాజిదా, అధికారులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణగా శక్తి యాప్ నమోదు

కొనకనమిట్ల,మేజర్ న్యూస్: మహిళ రక్షణ కోసం శక్తి యాప్ ఎంతో ఉపయోగపడుతుందని ఎస్సై రాజ్ కుమార్ అన్నారు.మొబైల్ ఫోన్ ఉపయోగించే కళాశాల విద్యార్థినులు, మహిళలు ఈ యాప్ ను నమోదు చేసుకోవాలన్నారు. ఒంటరిగా వెళ్లేటప్పుడు, ఆపదలో ఉన్నప్పుడు స్మార్ట్ ఫోన్ లో ఈ యాప్ ఉన్నట్లయితే ఫోన్ చేస్తే ప్రమాద స్థలానికి పోలీసులు చేరుకునే ఆవకాశముందన్నారు. ద్విచక్ర వాహన శోధకులు ఎలిమెంట్ తప్పని సరిగా ధరించాలని, రోడ్డు భద్రత చర్యలు గురించి ఎస్సై వివిధ సూచనలు చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో పోలీస్ కానిస్టేబుళ్లు ప్రసన్న, వెంకటేశ్వర్లు, దస్తగిరమ్మలు పలువురి మహిళా ఫోన్లలో శక్తి యాప్ ను నమోదు చేశారు.



## గండి పూడ్చేందుకు చర్యలు: ఎరిక్షన్‌బాబు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని పోతంపల్లి గ్రామ చెరువుకు గండి పడిన విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు వెంటనే అధికారులతో మాట్లాడి మమ్మతులను చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రొక్లేయిన్లు, సిబ్బందితో గండిని పూడుస్తున్నారు. తక్షణమే స్పందించినందుకు దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎరిక్షన్ బాబుకి ధన్యవాదములు తెలిపారు.






## రీసర్వే కోసం దరఖాస్తు చేసుకోవాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాసేపల్లిపాడు గ్రామస్తులు రీ సర్వే మార్పులు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని వాసేపల్లిపాడు గ్రామంలో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా సెకండ్ ఫేస్‌లో పైలట్ గ్రామంగా ఎన్నిక కాగా రెవి న్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. గ్రామం లో ఎవరికైనా తన భూమి సరిహద్దులు సంబంధించి సమస్యలు ఉంటే రీసర్వే కు దరఖాస్తు చేసుకొని భూముల సమస్యలను పరిష్కరించుకోవాలని తహసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ వై.మాధవి, మండల సర్వేయర్ సీ.నందయ్య, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వై.హనుమంతరావు, రెవిన్యూ, సర్వే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. తొలుత రెవెన్యూ అధికారులు గ్రామంలో రీ సర్వేకు సంబంధించి ర్యాలీ నిర్వహించారు.

## ఆర్టీసీ ఆదాయం పెంపునకు కృషి చేయాలి

**- డిపో మేనేజర్ మహ్మద్ సయాన బేగం**




కనిగిరి, మేజర్‌న్యూస్: ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు సిబ్బంది మరింత కృషి చేయాలని కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం అన్నారు. శుక్రవారం కనిగిరి డిపోలో డిపో ఆదాయం పెంచేందుకు వివిధ రూట్లో తిరిగే డ్రైవర్స్, కండక్టర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థతోపాటు తాము విధులు నిర్వహించే బస్సు నాది అనే భావంతో ఉద్యోగులు బాధ్యతలు తీసుకోవాలని తెలిపారు. షౌట్ అండ్ లోడ్, హల్ట్ అండ్ గో, అలైట్ ఆన్ రిక్వెస్ట్ అను విధివిధానాలు పాటించి ప్రజాదరణ మరింత పెంచే విధంగా ఉద్యోగులు పనిచేయాలని ఉద్యోగులకు అవగాహన కలిగించారు. అనంతరం కెఎంపిఎల్ సాధన కమిటి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ ప్రసాద్, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్స్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం తీరుతో అన్నదాతల్లో ఆందోళన



చీరాల రూరల్, మేజర్ న్యూస్: చీరాల రూరల్ మండలం ఈపురుపాలెం గ్రామంలోని పొలాల్లో నిలువ ఉంచిన ధాన్యం కల్లాలు వైయస్సార్ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి పరిశీలించారు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసి పోవడంతో గమనించిన ఆయన రైతులతో మాట్లాడా రు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ కల్లా ల్లో దాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో వర్షం పడిన ప్రతిసారి అన్నదాతలు ఆందోళన చెందా ల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం గిట్టుబాట ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## రెండు లారీలు ఢీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొనడంతో రెండు లారీ డ్రైవర్లకు స్వల్ప గాయాలు అయిన సంఘటన కొల్లూరు మండలంలో శుక్రవారం చోటు చేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు కొల్లూరు నుండి ఇసుకలోడుతో వెళుతున్న లారీ తెనాలి వైపు నుండి వస్తున్న ఖాళీ లారీ ఎదురెదురుగా వస్తు ఢీకొనడంతో రెండు లారీల డ్రైవర్లకు గాయాలు అయ్యాయి.

# కిట్స్‌లో ఘనంగా ఫేర్‌వెల్ వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ లో 2025 బ్యాచ్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల ఫేర్‌వెల్ పార్టీ శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సిఎస్‌సి, ఏఐఎంఎల్ విభాగాల విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం పాల్గొని, చివరి సంవత్సరం విద్యార్థులకు అద్భుతమైన వీడ్కోలు అందించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి, కళాశాల చైర్మన్ అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల విజయమే మా గర్వమన్నారు. నిజాయితీ, నైతికత, శ్రమతో మీరు పెద్ద స్థాయికి చేరుకోవచ్చు.మీరు ఎక్కడ ఉన్నా, కిట్స్ నుంచి చదివిన విద్యార్థిగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలి. మీ విజయాలతో మా కళాశాలకు గౌరవాన్ని తీసుకురావాలి




అని తెలిపారు. కళాశాల సెక్రటరీ అన్నా కృష్ణ చైతన్య మాట్లాడుతూ మీరు జీవితంలో ఎప్పుడూ కొత్త విషయాలు నేర్చుకునే ఆవేశాన్ని కలిగి ఉండాలి. ఈ ఫేర్‌వెల్ వేడుకల్లో విద్యార్థులు తమ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. వివిధ రకాల సాంస్కృతిక, వినోదాత్మక, సాంకేతిక కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి. సిఎస్.సి, ఏఐఎంఎల్ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక ఎల్‌బిజి భవనంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, నిరుద్యోగులు కలసి స్కూల్ అసిస్టెంట్స్ (పీఇ)167 పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో స్కూల్ అసిస్టెంట్స్ (పిఇ) పోస్టులు వివరాలను పరిశీలించగా జిల్లాలో 167 పోస్టులు వ్యాయామ విద్య ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వంకు జిల్లా విద్యాశాఖ అధికారులు 72 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని పంపించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉంటే అన్ని పోస్టులు జాబితా ను ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి పంచారన్నారు. కానీ ప్రకాశం జిల్లాలో ఉన్న 167 పోస్టులను భర్తీ చేయాలని గతంలో ఇదే అంశంపై జిల్లా అధికారులకు, ప్రజాప్రతి



నిధులకు అర్జీలు ఇచిన ప్రజా ప్రతినిధులు కానీ అధికారులు కానీ పట్టించుకోకుండా, డీఎస్సీ అభ్యర్థుల విన్నపాలను గాలికి వదిలేయడం జరిగిందన్నారు. నేటికి కూడా ఎటువంటి స్పందన లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఈ జిల్లాలో ఎస్ఏ, పీఈటిలకు జరిగిన అన్యాయంపై వెంటనే స్పందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు రోసిబాబు, దానియేలు, శ్రీనాథ్, రసూల్, మరియబాబు, వేణు, కుమారు, రాము సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి, క్రైస్తవుల మధ్య విభేదాలు సృష్టించే వారిని తరిమికొట్టాలి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: పాస్టర్ ప్రవీణ్ మృతి అడ్డుపెట్టుకొని కొందరు వ్యక్తులు ప్రభుత్వానికి క్రైస్తవుల మధ్య విభేదాలు సృష్టించే కుట్ర చేస్తున్నారని అలాంటి వారిని తరిమి కొట్టాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ సూచించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం క్రైస్తవ సంఘ కాపరులకు గౌరవ వేతనం విడుదల చేయడం పట్ల ఉప్పుగుండూరు గ్రామంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో దేవుని కృప ట్రస్ట్ మండల పాస్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కృతజ్ఞత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తేళ్ల మనోజ్ కుమార్ మాట్లాడుతూ క్రైస్తవుల అభివృద్ధికి టిడిపి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఆయన అందరినీ సమానంగా చూడాలన్న దృఢ



సంకల్పంతో పనిచేస్తున్నారని తెలిపారు. యూనియన్ కార్యవర్గం మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్‌ను శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్ర మానికి అతిథులుగా పాస్టర్ పాడి బండ్ల డానియల్ కొరియర్ గారు, యూనియన్ అధ్యక్షులు ఎర్రిచర్ల డేవిడ్, సెక్రటరీ గడ్డం ఇశ్రాయేలు, కోశాధికారి పారి దావీదు స్థానిక సంఘ కాపరి సుధాకర్ నంబూరి భాస్కర్, ఉసురుపాటి డానియల్, దెబ్బవరపు దానియేలు, మండల పాస్టర్స్ విరివిగా పాల్గొని ఈ కార్యక్రమంలో జయప్రదం చేసినారు.

# పెద్దపులి దాడిలో మృతిచెందిన కుటుంబానికి నష్టపరిహారం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దపులి దాడిలో మృతి చెందిన ఎద్దుకు తగిన నష్టపరిహారంను అటవీ క్షేత్రాధికారి చేతుల మీదగా పశు యజమానిదారునికి చెల్లించారు. వివరాలలోకి వెళితే కొర్రప్రోలు రేంజ్ పరిధిలోని పెద్దచామ బీట్ నందలి ఇటీవల అడవికి మేతకు వెళ్లిన ఎద్దుపై పెద్దపులి దాడి చేసి చంపినది. చనిపోయిన ఎద్దుకి నష్టపరిహారం క్రింద డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్ట్ టైగర్, మార్కాపురం వారు రూ.40వేలు డీడీని మంజూరు చేశారు. శుక్రవారం ప్రసన్న జ్యోతి, అటవీ క్షేత్రాధికారి, కొర్రప్రోలు వారి చేతుల మీదగా రేంజ్ కార్యాలయం నందు పశు యజమానిదారుడైన తుమ్మలబైలు గూడెం నకు చెందిన అర్తి మంతయ్యకు రూ.40వేలు డీడీని అందజేశారు. అటవీ సమీప గూడెం



ప్రజలను ఉద్దేశించి అటవీ క్షేత్రాధికారి వారు మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, అడవికి నిప్పు పెట్టవద్దని, ఎవరైనా వన్యప్రాణులకు హాని తలపెట్టినచో వన్యప్రాణుల సంరక్షణ చట్టం క్రింద తగు చర్యలు తీసుకోబడునని తెలియజేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో సుధాకర్, ఫారెస్ట్ బీట్ అధికారి పాల్గొన్నారు.

# బాలల బంగారు బాల్యంపై అవగాహన సదస్సు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల బంగారు బాల్యం భాగంగా పాఠశాలలో బాల బాలికలకు అవగాహన సదస్సు ప్రధానోపాధ్యాయురాలు ఎన్‌వి సుధారాణి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి టంగుటూరు మహిళా పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ చంద్ర లీల, షాట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి ఎన్.స్వప్న బాలికలకు ప్రత్యేకించి గుడ్ టచ్ బాడ్ టచ్, బాల్యవివాహాలు నివారణపై అవగాహన రాష్ట్ర




ప్రభుత్వం భద్రతపై ప్రవేశపెట్టిన పలు రకాల ఇన్ లైన్ సేవల టోల్ ఫ్రీ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సమావేశంలో పాఠశాల సిబ్బంది పి.సురేష్ రెడ్డి, కే.మాధురి, ఏ.ఈశ్వరమ్మ పాల్గొన్నారు.



## అక్రమంగా నిల్వ చేసిన బాణాసంచా సామాగ్రి స్వాధీనం

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ అనుమతి లేకుండా దుకాణంలో బాణాసంచా నిల్వ చేసి విక్రయిస్తున్న ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలోని మురళీకృష్ణ ఫ్యాన్సీ షాపు నందు దీపావళి టపాసులను నిలువ చేసి విక్రయిస్తున్న దుకాణంపై తన సిబ్బందితో కలిసి దాడి చేసి సుమారు 30 వేలు విలువచేసే క్రాకర్స్, టపాసులను సీజ్ చేసి దుకాణదారునిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు .ఎవరైనా ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా అక్రమంగా దీపావళి టపాసులను నిల్వ ఉంచిన, విక్రయించిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీరామ్ హెచ్చరించారు.

## బాల సంజీవని యాప్ పై శిక్షణ



కొల్లూరు, మేజర్‌న్యూస్: బాల సంజీవని నూతన యాప్ పై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులను నిర్వహించినట్లు అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని గన్నవరం విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం కొల్లూరు, అనంతవరం అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం నూతనంగా బాల సంజీవని యాప్ ను విడుదల చేసిందని ఆ యాప్ పై కార్యకర్తలకు వివరంగా సూచనలు అందించారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్డులో కారు దగ్ధం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీశైలం ఘాట్ రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం ఓ కారు పూర్తిగా దగ్ధమైన ఘటన జరిగింది. స్థానికుల వివరాల మేరకు గుంటూరుకు చెందిన జివిఎల్‌వి రవి కుమార్ వారి కుటుంబ సభ్యులతో కలిసి కారులో శ్రీశైల మల్లన్న దర్శనార్థమై బయలుదేరారు. ఒకసారిగా ఇంజన్ భాగంలోని బ్యాటరీలో షార్ట్ సర్క్యూట్తో పొగలు చెలరేగాయి. దీంతో డ్రైవర్ అప్రమత్తమై కారులో ఉన్నవారిని కారులో నుంచి దిగేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



నాగులప్పలపాడు, మేజర్ న్యూస్: ఒంగోలు సత్యనా రాయణపురంకు చెందిన పి.కోటేశ్వరరావు శుక్రవారం సాయం త్రం మద్దిరాలపాడు నుండి ఒంగోలు వెళుతున్న క్రమంలో 216 జాతీయ రహదారిపై ఒంగోలు వెళుతున్న బైపాస్ రైడర్ బస్సును ఢీకొని తీవ్ర గాయాల పాలయ్యారు. 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు నాగులుప్పలపాడు ఎస్సై శ్రీకాంత్ శుక్రవారం మజ్జిగ చలివేంద్రాన్ని గ్రామస్తుల చేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దాహార్తి తీర్చేందుకు పోలీస్ శాఖ ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో నాగులప్పలపాడు గ్రామ స్తులతో పాటు ఈ వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## చందన మాల్‌ను ప్రారంభించిన గునుపూడి



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాధపురం లోని కాలేజీ రోడ్డులో చందన సిల్క్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన చందనమాల్‌ను శుక్ర వారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గునుపూడి భాస్కర్ ను చందనా మాల్ నిర్వాహకులు గోళ్ల సుబ్రమణ్యం, గోళ్ళ బాబురావు , గోళ్ల శేషగిరిరావులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం గునుపూడి మాట్లాడుతూ మహానగరాల్లో లభించే పెండ్లి పట్టు చీరలు ఫ్యాషన్లు ఇప్పుడు పట్టణంలోని చందనామాల్లో లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ఉడుముల పిచ్చిరెడ్డి, ఉడుముల వరలక్ష్మి, ఆవుల తిరుపతమ్మగుంటూరీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




పొదిలి, మేజర్ న్యూస్: స్థానిక నిర్మల కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ శర్మని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని ఎల్. కె .జి విద్యార్థిని విద్యార్థులకు యు కె జి కి, యు కె జి విద్యార్థుల ను మొదటి తరగతికి పదోన్నతి చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు. అతిధుల మధ్య కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, సిహెచ్.రాజు, మహిళా నాయకురాలు వరి కూటి శిరీష , స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ రూబీ, హెడ్ మిస్ సిస్టర్ రాణి, విద్యార్థినీ విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గ్రామ ప్రజలకు శ్రీరామ కళ్యాణ ఆహ్వాన పత్రిక



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనుమల్లిపేట శ్రీమహాలక్ష్మమ్మ చెట్టు వద్ద ఆదివారం జరుగు శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించేందుకు, గ్రామ ప్రజలను కళ్యాణం చూతము రారండని ప్రతి ఇంటికి మేళ తాళంలతో వెళ్ళి బొట్టుపెట్టి, ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. భక్తులు అనేక మంది రామ కళ్యాణ ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సుబ్బారావు, కోశాధికారి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, కుమారు, వెంకట భారతి అనంతలక్ష్మి సత్యవతి, నాగమణి, వంశీ, శ్యాము, అనూష, రాజేష్, కృష్ణ, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్‌లో బిటెక్ విద్యార్థులకు వీడ్కోలు సభ




వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ అన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల బి.టెక్ (డేటా సైన్స్ విభాగము) ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, డేటా సైన్స్ విభాగ విద్యార్థులు వీడ్కోలు సభ (స్పెక్ట్రోమిక్ 2కె25) నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. డేటా సైన్స్ విభాగం ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సభ (స్పెక్ట్రోమిక్ 2కె25) జరిగింది. ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జగదీశ్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి ఉన్నతస్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. డేటా సైన్స్ విభాగాధిపతి డా.కె.సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదల, క్రమ శిక్షణలతో కెరియర్‌లో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భముగా డేటాసైన్స్ విభాగము మూడవ సంవత్సరం విద్యార్థులు, ఆఖరి చదువుతున్న విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ సందేశాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో డా.సి.యస్.రావు, డైరక్టర్ (అక్రిడిటేషన్స్) అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణ మూర్తి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# కాసు సేవలను అభినందించిన ఎమ్మెల్యే కందుల



పొదిలి, మేజర్‌న్యూస్: ఇటీవల అమెరికాలో జరిగిన తానా సమావేశాలకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త, కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాసు వెంకటేశ్వర్ రెడ్డి అమెరికాలోని ఆయన నివాసంకు రావాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆహ్వానించారు. ఆయన ఆహ్వానం మేరకు కందుల నారాయణరెడ్డి కాసు వెంకటేశ్వర్ రెడ్డి నివాసానికి వెళ్లారు. తన ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన ఎమ్మెల్యే కందులకు కాసు వెంకటేశ్వర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. కాసు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలకు తాను గులమయ్యానని కితాబిచ్చారు. ట్రస్ట్ ద్వారా చేసే సేవా కార్యక్రమాలతో పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కందుల కోరారు. కాసు సేవలు పార్టీకి అవసరమని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తే భవిష్యత్తులో పార్టీ మంచి గుర్తింపు ఇస్తుందని చెప్పారు. ఒక వైపు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తూ, మరోవైపు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

# సంతమాగులూరు యార్డ్ చైర్మన్‌గా తేలప్రోలు రమేష్

### ప్రతిభకు పట్టం కట్టిన అధిష్టానం - కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న వైనం



సంతమాగులూరు మేజర్‌న్యూస్: సంతమాగులూరు మార్కెటింగ్ యార్డు చైర్మన్గా తేలప్రోలు రమేష్ బాబును నియమిస్తూ టిడిపి అధిష్టానం ప్రకటన విడుదల చేసింది రెండో విడతగా రాష్ట్రంలో 38 యార్డ్ చైర్మన్‌లను నియమించగా సంతమాగులూరు యార్డ్ చైర్మన్గా తేలప్రోలు రమేష్ బాబును పార్టీ ప్రకటించింది మండలంలోని కుందుర్రు గ్రామానికి చెందిన రమేష్ బాబు గడచిన 20సంవత్సరాలుగా ప్రత్యక్ష రాజకీయాలలో ఉంటూ మంత్రి గొట్టిపాటికి అండగా ఉంటూ వచ్చారు 2019-24 సంవత్సరాల మధ్య వైసిపి అధికారంలో ఉండగా అప్పటి టిడిపి నాయకులు ఎంతో మంది వైసీపీలో చేరిన తేలప్రోలు రమేష్ మాత్రం మంత్రి గొట్టిపాటికి విధేయుడుగా ఉంటూ మండలంలో పార్టీకి కష్టకాలంలో అండగా ఉన్నాడు పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయనని యార్డు అభివృద్ధికి కృషి చేస్తానని రమేష్ బాబు తెలిపారు మండలంలో పార్టీ సీనియర్ నాయకులు చేపూరి వాసు రెడ్డి ఇతర టిడిపి నాయకులు రమేష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యవసాయ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఇటీవల జరిగిన వ్యవసాయ కళాశాలల క్రీడా పోటీలలో రాణించి మేనెలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అయోధ్యలో జరిగే జాతీయస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా వ్యవసాయ కళాశా లకు చెందిన విద్యార్థులు కె.యమున (రెండవ సంవత్సరం), మునయ్య (మూడవ సంవత్సరం), యస్.సుదేవు అను విద్యార్థులు ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో తరపున మేనెల రెండవ తేది నుండి ఐదవ తేదీవరకు నిర్వహించే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటున్నారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థుల ను కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి, కళాశాలడీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, కె.వి.యన్. ఎల్ ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుస్మిత, పిఇటి బండారు రవీంద్రబాబు, డి.మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ చొరవకు కృతజ్ఞతలు: బిజెపి నేత ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: అమెరికా ప్రతీకార సుంకాల నుంచి భారత ఫార్మా ఉత్పత్తులకు మినహాయింపు ఇవ్వడం ప్రధాని నరేంద్ర మోదీ పనితీరుకు నిదర్శనమని బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎస్సార్సీ ల్యాబొరేటరీస్ అధినేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. విదేశీ ఉత్పత్తులపై ఇటీవల భారీగా సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మొత్తం 60 దేశాల కంపెనీలపై వివిధ రకాల సుంకాలు విధించారని అన్నారు. మన దేశం ఎగుమతి చేస్తున్న 90 శాతం జనరిక్ ఔషధాలపై కూడా అమెరికా 27 శాతం టారిఫ్ విధించినట్టు చెప్పారు. మోదీ చొరవ కారణంగా రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడనున్నాయని ఆయన అన్నారు. ఇది పరోక్షంగా అమెరికాలో నివసిస్తున్న భారతీయులకు ఊరట కలిగిస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు.



## ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ స్వర్ణగీతకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ స్వర్ణ గీతను శుక్రవారం స్థానిక గీత నర్సింగ్ హోమ్ లో టిడిపి సీనియర్ నాయకులు ముల్లా షరీఫా, షేక్ మొహమ్మద్ అలీ, అల్లా బకాష్, ముల్లా జిలానిభాష, ఒగ్గ హేమరాజులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలవేసి, శాలువ కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మంచి సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

## మద్దిపాడు ఏఎంసి చైర్మన్‌గా మన్నం రాజేశ్వరి



చీమకుర్తి, మేజర్ న్యూస్: మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ గా "మన్నం రాజేశ్వరి ని నియమించారు.. చీమకుర్తి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మన్నం ప్రసాదు సతీమణి మన్నం రాజేశ్వరిని నియమించారు. మహిళా రిజర్వేషనులో భాగంగా మద్దిపాడు ఏఎంసీ చైర్మన్‌గా మన్నం రాజేశ్వరి నియమించడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి సీనియర్ నాయకులు మన్నం ప్రసాదు సుమారు 25 ఏళ్ల కు పైగా టీడీపీ పార్టీకి ఎనలేని కృషి చేస్తున్నారు. పార్టీ కష్ట సమయంలో ఉన్నప్పుడు గ్రామాలలో తిరిగి పార్టీ కోసం కృషి చేసిన మన్నం ప్రసాదు సతీమణి మన్నం రాజేశ్వరి కి మద్దిపాడు ఏఎంసి చైర్మన్ పదవి దక్కింది. పదవి రావడానికి కృషి చేసిన పార్టీ నాయకత్వానికి, స్థానిక ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ కి మన్నం ప్రసాదు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చెన్నారెడ్డిపల్లిలో సోలార్ వీధిలైట్లు ఏర్పాటు



తర్లుపాడు, మేజర్ న్యూస్: మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామ పంచాయితీకి తర్లుపాడు మండలంలో గల రీన్యూసోలార్ ప్లాంట్ సంస్థ 25 సౌర విద్యుత్‌తో వెలిగే రూ.750000లు విలువ చేసే వీధి లైట్లను చెన్నారెడ్డిపల్లి సర్పంచ్ కుందురు వెంకట సుబ్బు లుకు అందజేశారు. అనంతరం గ్రామంలో 22 సౌర వీధి లైట్లను ఏర్పాటుచేశారు. తర్లుపాడు గ్రామంలో ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్, బస్టాండ్ సెంటర్‌లో మూడు సౌర వీధిలైట్లను ఏర్పాటు చేశారు. చెన్నారెడ్డి పల్లి గ్రామ ప్రజలు రీన్యూ సంస్థ వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు కుందురు సత్యనారాయణ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు

### జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తామని జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాల కృష్ణ తెలిపారు. శుక్రవారం జేసి ఛాంబర్‌లో జిల్లా ప్రొక్యూర్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జేసి మాట్లాడుతూ 2024-25వ సంవత్సరం గ్రేడ్-ఏ ధాన్యానికి మద్దతు ధర క్వింటాకు రూ 2320, సాధారణ రకం మద్దతు ధర క్వింటా రూ 2300లు అని తెలిపారు. ఈ సంవత్సరం రబీ పంట కాలానికి రైతులు 32,425 ఎకరాలలో వరి పంటను సాగు చేశారని, 76397 మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుమతిగా వచ్చిందని, 10,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్దేశించబడినదని తెలిపారు. జిల్లాలో పండిన వరి ధాన్యాన్ని సేకరించుటకు 27 మండలాలలో 239 రైతు సేవా కేంద్రాలను అనుసంధానం చేస్తూ 41ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలోని 41ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించబడిన ధాన్యం అనుసంధానం చేయబడిన 11 రైస్ మిల్లులకు రవాణా చేయాలని సూచించారు. జిల్లాలోని రైతులందరూ తాము పండించిన వరి ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లలో ధర ఎక్కువ ఉన్నచో అమ్ముకోవచ్చునని ఒకవేళ బహిరంగ మార్కెట్ ధర కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉంటె రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు విక్రయించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ సబ్ కలెక్టర్ మార్కాపురం, రెవిన్యూ డివిజనల్ అధికారి ఒంగోలు, జిల్లా పౌరసరఫరాలశాఖ సంస్థ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘాల అధికారులు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ధ్వజ, విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో ఇమ్మడి కాశీనాథ్





మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో గణపతి సహిత సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర స్వామి వారి శిఖర, కలశ శిలా ధ్వజ నూతన విగ్రహా ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక మహొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయరావు, నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, మట్టం శ్రీనివాసులు, చాబోలు ఫణీంద్ర, ఈర్ణపాటి రమణ, దురుబేసుల శ్రీనివాసులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు ప్రారంభోత్సవంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి మరువలేనిదని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పట్టణంలో ఒక కోటి యాభై లక్షల రూపాయలతో చేపట్టిన 19, 20 వార్డు, 12 వార్డులలో సీసీ రోడ్స్‌ని శుక్రవారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ మనది అభివృద్ధి ప్రభుత్వం ప్రజల బాగోగులు, ప్రజల సంక్షేమం, ప్రజల అభివృద్ధి మన ప్రభుత్వ ధ్వేయం. మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలల కాలంలో ప్రజా సంక్షేమం కోసం, ప్రజల ఆనందం కోసం, ప్రజల అభివృద్ధి కోసం మనం చేస్తున్న మంచి పనులు చూస్తున్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పి4 అనే సరికొత్త కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు.

2047 అభివృద్ధి విజన్‌గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది. ఏపీ రాజధాని అమరావతిని తిరిగి నిలబెట్టేందుకు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. కేంద్ర సహకారంతో ఇప్పటికే నిధులు మంజూరై త్వరలో పనులు ప్రారంభమవుతున్నాయి. యువ నేత మనందరి స్ఫూర్తి ప్రదాత ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు మంగళగిరి నియోజకవర్గంలో పేదవారిని గుర్తించి ఇంటి స్థలాన్ని అందించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కమిషనర్ మహేష్ వార్డు కౌన్సిలర్లు దారం నాగమణి-సుబ్బారావు, నక్క రంగా - చంద్ర, కనకం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, క్లస్టర్లు, యూనిటీ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జిలు, మహిళలు, వివిధ హోదాలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## రామతీర్థం తిరునాళ్లను ప్రశాంతంగా జరుపుకోవాలి

### ప్రభల నిర్వహణ కమిటీ సమావేశంలో ఒంగోలు డిఎస్పి శ్రీనివాసరావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రామతీర్థం తిరునాళ్లను ప్రశాంతంగా జరుపుకోవాలని ఒంగోలు డిఎస్పి ఆర్.శ్రీనివాసరావు, చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు తెలియజేశారు. శుక్రవారం చీమకుర్తి పోలీస్ స్టేషన్లో రామతీర్థం తిరునాళ్లకు సంబంధించి ప్రబల ఏర్పాటు చేస్తున్న నిర్వాహకుల కమిటీతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఒంగోలు డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 11వ తేదీ చీమకుర్తి పట్టణంలో జరిగే మందిరాల సంబరాలు, 12వ తేదీ జరిగే రామతీర్థం (గంగమ్మ) తిరునాళ్ళను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. విద్యుత్ ప్రభల వద్ద నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు ఇచ్చిన సమయానికి నిలిపివేయాలన్నారు. చీమకుర్తిలో జరిగే మందిరాల సంబరాల రోజు, వామ్మ తీర్థం తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, రాకపోకలకు సమస్యలు తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ



సమావేశంలో చీమకుర్తి ఎస్సై కృష్ణయ్య, ప్రభల నిర్వహణ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేగేటును పరిశీలించిన సబ్ కలెక్టర్ శ్రీపూజ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు మండలంలో సుబ్బరాయు డు సత్రం రైల్వే గేటును శుక్రవారం రెవెన్యూ, రైల్వే అధి కారులు ఉమ్మడిగా పరిశీలించారు. చాకిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సుబ్బరాయుడు సత్రం వెళ్లడానికి రైల్వే గేటు స్థానంలో అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయడా నికి రైల్వే శాఖ గతంలో నిర్ణయించింది. అప్పటిలో పనులు కూడా ప్రారంభించారు.అయితే అండర్ బ్రిడ్జి బదులు ఓవర్ బ్రిడ్జి నిర్మించాలంటూ సుబ్బరాయుడు సత్రం ప్రజ లు అడ్డుకున్నారు. అక్కడ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తే సుబ్బరాయుడు సత్రం తోపాటు చాకిచర్ల, పెద్దపట్టపు పాలెం ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. అక్కడ ఓవర్ బ్రిడ్జి నిర్మించడానికి అవసరం ఉందా లేదా నిర్ణయించడానికి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ కలిసి ఒంగోలు రైల్వే అడిషనల్ డివిజనల్ ఇంజ నీర్ కె వెంకటేశ్వర్లు,స్థానిక తహశీల్దార్ టి.శ్రీనివాసులు, కావలి రైల్వే ఎస్ఎస్ఈ షేక్ హుస్సేన్, ఎస్ఎస్ఈ వర్క్ ఆర్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి




దర్శి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లబ్ధిదారులకు అందచేశారు. ముఖ్య మంత్రి సహాయ నిధి రూ.18,32,163లు చెక్కులు పంపిణీ చేశారు. జక్కా లక్ష్మీ కుమారి రూ.35,786లు, తాతపూడి విజయమ్మ రూ.1,64,768లు, కందిమల్ల రామాదేవి, సింగన్నపాలెం రూ.41,250లు, పాలేపోగు శ్రీను రూ.97,700లు, పావులూరి జ్యోతి, రూ.41,960లు చెక్కులను డాక్టర్ లక్ష్మి అందచేశారు. అదేవిదంగా ఎల్.ఓ.సి రూ.14,50,699లు లబ్ధిదారులకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి సీనియర్ నాయకులు నాగులపాటి శివకోటేశ్వరరావు, కాట్రాజు నాగరాజు, దారం సుబ్బారావు తదితర నాయకులు ఉన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభల సమన్వయకర్తగా ఉపాధ్యాయులు రామారావు

కొనకనమిట్ల, మేజర్ న్యూస్: ప్రపంచ తెలుగు మహాసభల సమన్వయకర్తగా చినారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండిట్ తాళ్లూరి రామారావు నియమితులయ్యారు. ఈయన స్వగ్రామం పొదిలి నగర పంచాయతీలోని బాప్టిస్ట్ పాలెం. 2025 డిసెంబర్ 11నుండి 15 తేదీ వరకు రాజమహేంద్రవరంలో జరగబోయే ప్రపంచ తెలుగు మహాసభలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా సమన్వయకర్తగా ఎన్నికయ్యారు. ప్రపంచ స్థాయిలో జరిగే తెలుగు మహాసభలకు సమన్వయ కర్తగా ఎంపిక కావడం హర్షనియమని పలువురు కొనియాడారు.

ఈ సందర్భంగా చిన్నారి కట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, ఉపాధ్యాయులు రామారావుకు అభినందనలు తెలియజేశారు.

## ఎయిడ్స్ నిర్మూలన ప్రచారం అభినందనీయం

### – అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ –

అద్దంకి, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేయాలని అప్పుడే క్షేత్రస్థాయిలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాడు రవి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్లో పాల్గొన్న మంత్రి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కొరకు ఏవిధంగా సోకుతుంది ఒకవేళ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సోకిన వ్యాధిగ్రస్తులు ఎవరైనా ఉంటే వారికీ ఎక్కడ వైద్య సేవలు అందుతున్నవి ఎయిడ్స్ వ్యాధి సూపకుండా ఉండాలంటే




ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే పలు అంశాలపై ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు రూపొందించిన ప్రజలకు అవగాహన కలిగించే గోడ పత్రికలను హెల్ప్ టిఐ మేదరమెట్ల ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ మంత్రి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆర్డీవో టీ. చంద్రశేఖర్ నాయుడు, మేదరమెట్ల ప్రోగ్రాం మేనేజర్ డి.సి.హెచ్. కోటేశ్వరావు, అద్దంకి హెల్ప్ టిఐ ఔట్రిచ్ వర్కర్స్ ఏం సామ్రాజ్యం భవాని పాల్గొన్నారు.



## అందరూ చదవాలి అంటూ బడిబాట ప్రచారం చేస్తున్న వెంకయ్య

బాపట్ల మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించండి, అందరికీ విద్య - మనందరి బాధ్యత పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం రండి అంటూ చుండూరు మండలం వేటపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బట్టు వెంకయ్య ద్విచక్ర వాహనంపై తెనాలి డివిజన్, గుంటూరు డివిజన్, బాపట్ల డివిజన్లో పర్యటిస్తూ అందరికీ విద్యా- అందరి బాధ్యత అనే నినాదంతో శుక్రవారం బాపట్ల గడియారం స్తంభం సెంటర్లో ద్విచక్ర వాహనంపై మైకులో ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం పిల్లలకు ఉచిత విద్య కోసం రూ. వందల కోట్లు ఖర్చు చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అర్హులైన ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారని, విద్యార్థులకు ఉచితంగా సమదుస్తులు, పుస్తకాలు, బ్యాగు లు, బూట్లు, బెల్టులు ప్రభుత్వం అందజేస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ప్రచార కార్యక్రమం మార్చి 15 నుండి జూన్ 15 వరకు 90 రోజులు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

## చట్టాలపై అవగాహన



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: వృద్ధులకు కుటుంబ సభ్యులకు, సీనియర్ సిటిజన్స్ కు శుక్రవారం నాగులుప్పలపాడు సచివాలయంలో సిఐ ఎస్.శ్రీకాంత్ బాబు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. చట్టాలపై అవగాహన కల్పించి వారికి ఎదైన సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌లో కాని, 100కి ఫోన్ చేసి వారి సమస్యను తెలపవచ్చు అన్నారు. అదే విధంగా శక్తి యాప్ మీద మహిళలకు, మహిళా పోలీసులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు శక్తి యాప్ ద్వారా వారి సెల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు ఆపదలో పోలీసు ద్వార రక్షణ ఎట్లా పొందవచ్చో తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో తిరపతిరెడ్డి, మహిళలు మహిళా కానిస్టేబుల్ పరమేశ్వరి ,మహిళా పోలీసులు మాధురి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## 'మల్లవరపు మస్తాన్'కు నివాళులు



చీమకుర్తి, మేజరన్యూస్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి స్వర్గీయ మల్లవరపు మస్తాన్ 4వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మల్లవరపు మస్తాన్ చిత్రపటానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, పలు కుల సంఘాలు,ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ప్రకాశం జిల్లా కన్వీనర్ తోరటి ఆనంద్ మాదిగ,పాటిబండ్ల గంగయ్యమాదిగ, చింతలపాలెం యలమందబాబు ,కర్నా ప్రసాద్, బిరుదుల లింగయ్య, పత్రా నాగరాజు కొండయ్య మాదిగ,తెళ్ళ వెంకటేశ్వర్లుమాదిగ , పాటిబండ్ల జక్కరయ్య మాదిగ ,బట్టి సల్మాన్, బక్క రత్నం మాదిగ, మల్లవరపు చిట్టిబాబు,మల్లవరపు ప్రదీప్,మల్లవరపు బాలు,జొన్నలగడ్డ పెరమ్మలిఅత్యాల దావీదు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతికి ఆయువుపట్టు బాపట్ల




బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగు జాతికి ఆయువుపట్టు లాంటిది బాపట్ల జిల్లా తెలుగు రాష్ట్ర అవతరణకు ఇక్కడే పునాదులు పడ్డాయి. తెలుగు సాహిత్యం ఇక్కడే ఓనమాలు దిద్దుకుంది. తెలుగు పద్యం బాపట్ల జిల్లాలోనే పుట్టింది. తెలుగు లిపి కూడా బాపట్ల జిల్లాలోనే పురుడు పోసుకుంది. తెలుగు తల్లికి కూడా బాపట్లే పుట్టినిల్లు. ఆంధ్రుల చరిత్ర కూడా బాపట్ల జిల్లాలోనే ప్రారంభమైంది.ఈ విధంగా తెలుగు వారి వైభవానికి బాపట్ల ముత్యాల పందిరి వేసిందని ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్ డి.చక్రపాణి చెప్పారు. ఆంధ్ర మహాభారతాన్ని బాపట్ల కు చెందిన ఎర్రాప్రగడ గట్టెక్కించారని అద్దంకి చెందిన పద్య కవి డివిఎం సత్యనారాయణ చెప్పారు. బౌద్ధానికి పెద్దపీట వేసి,ఆచార్య నాగార్జునుడి జన్మస్థలంగా భాసిల్లుతున్నది బాపట్ల జిల్లా అని ఆయన వివరించారు. బాపట్ల జిల్లా తృతీయ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో జరిగింది. సభకు ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డబ్ల్యు ఏ జె కె మూర్తి అధ్యక్షత వహించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, సుశీల కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ ప్యార్లీ సునీల్ కుమార్, సెర్ప్ కార్యదర్శి సి హెచ్ పార్థసారథి, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, ఉపాధ్యాయ నాయకులు గురజాల శ్రీనివాసరావు, తెలుగు పండితులు పరిమి సుబ్రహ్మణ్యం శాస్త్రి,విశ్రాంత రైల్వే ఉద్యోగి మానం అప్పారావు, నాయకులు ఉమా రెడ్డి రామారావు, సీనియర్ సిటిజన్స్ నాయకులు జీవి బ్రహ్మం, శ్రీహరి రావు, బందా బాబు,జన విజ్ఞాన వేదిక కార్యదర్శి యాజలి భాస్కరరావు, మాజీ కౌన్సిలర్ జిట్టా కన్యాకుమారి, యోగా గురువు ధూళిపాళ్ల శైలజ, చిత్ర కారుడు జీవి, రావూరి నరసింహ వర్మ, మాజీ సైనికుల సంఘం నాయకులు కృష్ణారావు, విశ్రాంత తాసిల్దారులు సత్యనారాయణ, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయ భవనాలు నిర్మింపజేసిన చక్రపాణిని పట్టణంలోని పలు సంఘాల వారు ఘనంగా సన్మానించి, ఆయన సేవలను కొనియాడారు.

# ఈనెల 10 నుంచి మీ భూమి-మీహక్కు రీసర్వే

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఈనెల 10వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రి-సర్వే ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా మీ భూమి-మీ హక్కు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు భట్టిప్రోలు గ్రామపంచాయితీ సర్పంచ్ దారా రవికిరణమయి అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయితీ కార్యాలయం వద్ద మీ భూమి-మీ హక్కు,మీ భూమికి-మీ పేరు ప్రతి భూమికి సరిహద్దులు ప్రతి భూమికి రికార్డులు అనే కార్యక్రమాన్ని భట్టిప్రోలు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ తన్నీరు లీలా ఆనంద ఫణి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ యజమానుల సంతృప్తే ధ్యేయంగా భూముల రీసర్వే విధానాన్ని సమూలంగా మార్చివేసి,నూతన విధానంలో భూ సర్వే ని చేపట్టెందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.ఆర్ ఐ ఫణి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూ సర్వే రికార్డులు 100 సంవత్సరాల క్రితం తయారు చేయబడ్డాయని ఆ తర్వాత భూమి పైన జరిగిన సరిహద్దుల మార్పులు పూర్తిస్థాయిలో చేయకుండా రికార్డులు కొనసాగించబడ్డాయన్నారు. ప్రస్తుత సాంకేతిక మరియు ఆధునిక పరికరాల కు అనుగుణంగా రికార్డులను ఆధునికరిస్తూ,మెరుగైన నాణ్యతతో రాష్ట్రంలోనే ప్రతి భూ యజమానికి న్యాయం చేయటం కోసం ప్రభుత్వం రీ సర్వే కొనసాగిస్తున్నదన్నారు. అధికారులు తయారు చేసిన రికార్డులపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో అప్పీలు చేసుకునే అవకాశం భూ యజమానికి ఉన్నదన్నారు.ప్రతి రైతుకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకం జారీ చేయబడుతుందన్నారు.మునుముందు భూ రిజిస్ట్రేషన్లు సులభతరం అవుతాయన్నారు. ఇకపై సరిహద్దు వివాదాలు తొలగిపోయి,రైతులకు భద్రత కలుగుతుందన్నారు.ఒకవేళ ఎక్కడైనా వచ్చినచో సులభతరంగా మరియు త్వరితగతిన పరిష్కరించబడుతాయన్నారు.భూ సర్వే సమయమున ఎటువంటి రుసుము లేకుండా సబ్ డివిజన్ చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.వీఆర్వో కాళీ కృష్ణ మాట్లాడుతూ రి సర్వే చేయబడుతున్న గ్రామాలలోని భూ యజమానులకు సర్వే జరుగు తేదీ,సమయం, ముందుగానే వ్యక్తిగత నోటీసులు ద్వారానే కాకుండా ఎస్ఎంఎస్,ఫోన్ కాల్స్ ద్వారా, లేదా వాట్సాప్ సందేశం ద్వారా కూడా తెలియజేయడం పడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దారా చెన్నయ్య,ఆదిన బసవ పున్నయ్య,తన్నీరు కోటయ్య,ఎర్రంశెట్టి బాబు,పంచాయతీ సిబ్బంది, సర్వేయర్లు,వీఆర్వోలు, ప్రజలు,రైతులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్యశిబిరానికి విశేష స్పందన



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో వినుకొండ డాక్టర్ దస్తగిరి వారి వెన్నెల నేత్రాలయం సౌజన్యంతో స్థానిక గీతా మందిరంలో, డాక్టర్ పూర్ణిమ బృందం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించిన నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 9 గంటల నుంచి గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో 120 మంది కంటి పరీక్షలు చేయించు కోగా, 50 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. వీరికి వినుకొండ వెన్నెల నెత్రాలయములో ఉచితంగా శుక్లం ఆపరేషన్ చేస్తామని తెలిపారు. వారిలో 10 మందిని శుక్లం ఆపరేషన్ కొరకు తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళీ కృష్ణ, పసుపులేటి ఆంజనేయులు, అలహరి హరి ప్రసాదు, డాక్టర్ దేవ పాలన , పువ్వాడ రామకోటేశ్వరావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి,, ఊటుకూరి రామకోటేశ్వరావు, నర్రా శ్రీలక్ష్మి, అన్నంగి సుబ్బారావు, పి ఎల్ వి నరసింహారావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, అంజాద్ భాష, నాగయ్య, బాబురావు, తదితరులు పాల్గొన్నారు. సర్వేంద్రియానం నైనం ప్రధానం కావున మన కళ్ళను మనం జాగ్రత్తగా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించు కుంటూ ఆరోగ్య నియమాలు పాటించి దృష్టి దోషం లేకుండా చూసుకోవాలని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళీ కృష్ణ అందించారు.

# బాలికల వసతిగృహంలో బాబు జగజీవన్‌రావ్ జయంతి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రావ్ 118 వ జయంతి వేడుకలు నేడు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ ( కొత్త వారి వీధి ) రైతు బజార్ పక్కన, రైల్వే స్టేషన్ రోడ్డు, బాపట్ల నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ దెబోరా.



## అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన వేటపాలెం మండలంలో చాలామంది నిరుపేదలు ఉన్నారన్నారు నివేశ స్థలాలు లేకుండా జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వోదయ కాలనీ ఇందిరా కాలనీ ప్రాంతాలలో తరతరాలుగా జీడిబట్టీ కార్మికులుగా జీవిస్తున్నారన్నారని, చిన్నపాటి గుడిసెల్లో రెండు మూడు కాపురాలు చేస్తున్నారని చెప్పారు. చాలామందికి ఆధార్ కార్డులు లేవన్నారు వీరందరినీ గుర్తించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలకు అర్హత సాధించే విధంగా అధికారులే చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మచ్చా అయ్యప్ప రెడ్డి, లక్ష్మీ ప్రవణి, రవణమ్మ, బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సాధికార సభ్యులను సత్వరమే నియమించండి

**టిడిపి కార్యకర్తల సమావేశంలో పువ్వాడి వెంకటేశ్వర్లు**



పామూరు, మేజర్‌న్యూస్: కుటుంబ సాధికార సభ్యులు బూత్ స్థాయి పరిధిలో 60 ఓటర్లకు ఇద్దరు పురుషుడు, మహిళ సభ్యులను సత్వరమే నియమించాలని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో టిడిపి నాయకులు త్వరగ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి మండల సీనియర్ నాయకులు పువ్వాడి రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పునాటి వెంకటేశ్వర్లు, బూత్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్, దనెంకుల రవి, పునాటి భాస్కర్, పోక నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దుర్వాసనతో ప్రజలకు తప్పని ఇబ్బందులు



ముండ్లమూరు, మేజర్ న్యూస్: మండలంలోని మారెళ్ళ గ్రామంలో సైడ్ కాలువలో చెత్త చెదారంతో నిండిపోయి దుర్వసన వెదజలుతుంది బీసీ కాలనీ సైడ్ కాలవలో మురుకునీరు చెత్త పేరుకొని పోయింది. దోమలు విపరీతంగా ఉన్నాయి. వాటి వల్ల పిల్లలకి జ్వరాలు వస్తున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో పని చేసే సిబ్బందికి అలాగే గ్రామ సెక్రెటరీకి ఫిర్యాదు చేయడం జరిగిందని. ఎవరూ పట్టించుకోలేదని గ్రామస్తులు అంటున్నారు. ఉన్నత అధికారులు స్పందించి కాలువలో పేరుకు పోయిన చెత్త చెదారంను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## అర్హులకు ఎస్సీ రుణాలు అందజేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఎల్‌బిజి భవనం నందు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవ్వాజి రాజు అధ్యక్షతన, జిల్లా ఆఫీస్ బ్యారర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా ఐదేళ్లలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీలు ఒక్క రుణాన్ని కూడా పొందలేదని ఎస్సీ కార్పొరేషన్ మూడు ముక్కలు చేసి చైర్మన్ లను నియమించే ప్రక్రియకు పరిమితమై ఎస్సీ కార్పొరేషన్‌కు అన్యాయం చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ ప్రకటించింది. ఇవి బ్యాంకు సంబంధిత రుణాలుగా ప్రకటించిందని అయితే ప్రకటించిన సబ్సిడీ కూడా లోన్ అనంతరమే లబ్ధిదారులు తీసుకోవాల్సి వస్తుందన్నారు. కోనేరు రంగారావు సిఫారసులు ప్రాతిపదిక మీద ప్రతి దళిత కుటుంబానికి రెండు ఎకరాల భూమిని ఇవ్వాలని, వ్యవసాయ భూములను బోర్లు, మోటారులు, కరెంట్ కనెక్షన్ యస్‌సి లాబ్ధిదారులకు ఇవ్వాలని ఏప్రిల్ మాసంలో సామాజిక రథసారథుల జయంతి కార్యక్రమాలు నిర్వహించే మాసంగా ఉన్నప్పటికీ కార్యక్రమాల నిర్వహణపై నేటికీ దళిత ప్రజా సంఘాలతో కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం జరగకపోవడం బాధాకరమని వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని దళిత ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు జిల్లా ఉపాధ్యక్షులు వి.మోజేష్, టి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల హక్కుల్ని హరిస్తున్న వక్ఫ్ సవరణ చట్టం

**- మైనారిటీ హక్కుల కోసం ఉద్యమించాలి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: వక్ఫ్ సవరణ చట్టం పేరుతో మైనారిటీల హక్కులను హరించేందుకు కేంద్రం యోచిస్తుందని, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు నిర్దేశించిన చట్టాన్ని కాపాడుకునేందుకు మైనారిటీలు అందరు ఐక్యం కావాలని సిపిఎం నాయకులు సూచించారు. హిందుత్వ అజెండాతో ముస్లింలపై విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు వ్యతిరేకంగా ప్రజల్ని కూడగట్టాలని వారు పేర్కొన్నారు. శుక్రవారం నాడు లౌకిక విలువలు, మైనారిటీ హక్కులు హరిస్తున్న వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా సిపిఎం నగరకమిటి ఆధ్వర్యంలో ఇస్లాంపేట, గాంధీనగర్ ప్రాంతాల్లో కరపత్ర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు ఎండి యాసిన్ మాట్లాడుతూ హిందుత్వ మతోన్మాద ఎజెండా అమల్లో భాగంగా బిజెపి ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిమ్స్, మైనార్టీ, క్రిస్టియన్స్, దళితులు, మహిళపై హిందుత్వ పేరుతో దాడులు జరుపుతున్నారని. ముస్లిం మైనార్టీ హక్కుల కోసం జరిగే పోరాటాల్లో సిపిఎం పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నగరనాయకులు టి..మహేష్, జిలాని బాషా, ఎస్‌కె పీర్, జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

# తాండ్ర దంపతులకు సన్మానించిన మాజీ సైనికులు



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నుకోబడిన బాపట్ల వాసి తాండ్ర సాంబశివరావు ను బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా లోని పలు సంఘాల ప్రతినిధులతో కలిసి నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు దంపతులకు ఘన సన్మాన సత్కార సభ ఏర్పాటు చేసి, బాపట్ల ప్రాంతం నుండి పోటీ చేసి రాష్ట్రంలోని మెజారిటీ మాజీ సైనిక సంక్షేమ సంఘాల ప్రతినిధుల మనస్సులను గెలిచి మద్దతు కూడగట్టుకోవటమే కాకుండా మంచి మెజారిటీ తో గెలుపొండటం అభినందనీయమని నిజాంపట్నం అసోసియేషన్ ప్రెసిడెంట్ (జిల్లా సెక్రటరీ) షేక్ సుల్తాన్ మెహబూబ్, మహమ్మద్ గౌస్, జిల్లా గౌరవాధ్యక్షులు మొహమ్మద్ ఆయూబ్, చెరుకుపల్లి అసోసియేషన్ ప్రెసిడెంట్ తలశిల సుబ్బారావు లు కొనియాడారు. బాపట్ల అసోసియేషన్ కు మరియు బాపట్ల జిల్లా అసోసియేషన్ లకు అధ్యక్షునిగా ఆదరించి, అభిమానించి తనను అన్ని వేళలా అనుసరించిన జిల్లాలోని ప్రతి మాజీ సైనికుని కి రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేశారు. రాష్ట్ర అధ్యక్షునిగా తన పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోను అని తాండ్ర సాంబశివరావు ఉద్ఘాటించారు. కార్యక్రమంలో సభాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి తో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సెక్రటరీ షేక్ కరిముల్లా, జాయింట్ సెక్రటరీ ఆసోది రామకృష్ణా రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, ముఖ్య సలహా దారులు తోట దుర్గా రావు మరియు నిజాముద్దీన్, ఆడిట్ విభాగం సి హ్. కృష్ణా రావు, మునిపల్లె శ్రీనివాసరావు లు, సీనియర్ మహిళా సభ్యురాలు మాధవిలత సహా మాజీ సైనికులు భారీగా పాల్గొన్నారు.

# ప్రవీణ్ ప్రగడాల మృతిపై సమగ్ర విచారణ చేయాలి



రేపల్లె మేజర్ న్యూస్:పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సంతాపం తెలియజేస్తూ సమగ్ర దర్యాప్తు చేయవలసిందిగా కోరుతూ రేపల్లె పాస్టర్ల ఐక్యవేదికఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ పగడాల మృతి పై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని అంటూ నినాదాలు చేస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఈ ఎల్ సి లూథరన్ చర్చి డెలికేట్ జి ప్రశాంత్ కుమార్ ట్రెజరర్ అజయ్ చర్చ్ పాస్టర్ పుట్ట అబ్రహం వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ నాయకులు చిత్రాలు ఓబేదు ఐఆర్ఎఫ్ విద్యాసంస్థల అధినేత రెబ్బా. ఇమ్మానుయేల్ రెబ్బ జాన్ ప్రసాద్. జై భీమ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా కన్వీనర్ న్యాయవాది రమేష్ రాంజీ, సిపిఎం పార్టీ రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మనీలాల్. తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో గత నెల24 వ తారీఖున పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి, వారి యొక్క మరణం యావత్తు తెలుగు రాష్ట్రాల వారి యొక్క హృదయాలను చాలా గాయపరిచిందని ఇలా అకాల మృతి చెందడం వారి యొక్క మరణానికి అనేక రకాలైన కోణాలలో అనుమానాలు వ్యక్తపరుస్తున్నాము అన్నారు. ఈ నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు ప్రభుత్వం తీసుకొని తగు న్యాయం చేయవలసిందిగా రాష్ట్రంలో క్రైస్తవ మైనారిటీలకు భద్రత చేకూర్చి సేవకులకు రక్షణ కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. క్రైస్తవులపై ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల.. గ్రామాల చర్చి పాస్టర్లు సంఘ పెద్దలు ర్యాలీలో పాల్గొన్నారు.. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం అందజేశారు..

# బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఏరువారిపల్లి గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ దమ్ము వెంకటయ్య అధ్యక్షతన బంగారు బాల్యం, మిషన్ శక్తి కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా బంగారు బాల్యం అనే కార్యక్రమానికి జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు అందుకున్న ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయాకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఈ నెలలో పెళ్లి ముహూర్తాలు ఉన్నందున బాల్య వివాహ నిషేధ చట్టంపై అవగాహన కలిగించాలని చర్చించారు. గ్రామంలో పదవ తరగతి పూర్తయిన బాలలందరూ ఈ నెలలో ఏడో తారీఖు తర్వాత ఇంటర్మీడియట్ కళాశాలలో చేరాలని అలాగే కమిటీ బాధ్యత తీసుకోవాలని తీర్మానించారు. 10 తర్వాత 11వ తరగతి పెళ్లి కాదు అనే నినాదంతో గ్రామంలో ప్రచారం చేపట్టారు. బాలల ఆరోగ్యం కొరకు పాఠశాలలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వాటర్ బెల్ కార్యక్రమం పై అవగాహన కలిగించాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో బంగారు బాల్యం కమిటి సభ్యులు, ప్రధానోపాధ్యాయురాలు మహబూబ్ ముంతాజ్, మహిళా పోలీస్ వి.సుస్మిత, ఎఎన్ఎం ఎం.శ్రావణి, విఓఎ అనూష, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్స్, కుమారి, శ్రీదేవి, దేవమ్మ, ఆశా కార్యకర్తలు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు ధనరాజ్, శివ, 10వ తరగతి విద్యార్థులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శక్తి యాప్‌పై విస్తృత అవగాహన

బాపట్ల మేజర్ న్యూస్: తక్షణ పోలీస్ సహాయం కోసం మహిళలు శక్తి యాప్ వినియోగించుకునే విధానం గురించి జిల్లాలోని శక్తి బృందాలు విస్తృత అవగాహన కల్పిస్తున్నాయి. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ ఎస్సై చంద్రావతి ఆధ్వర్యంలోని శక్తి బృందం శుక్రవారం బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సుమారు 200 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. కొందరు విద్యార్థినీలను ఎంపిక చేసి వారితో శక్తి వారియర్ గ్రూప్ లను ఏర్పాటు చేసి గ్రూప్ యొక్క ప్రత్యేకతలను వివరించారు. ఈ సందర్భంగా మహిళా ఎస్ఐ మాట్లాడుతూ శక్తి యాప్ మహిళల భద్రత కొరకు రూపొందించబడిందన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ తక్షణ సహాయం అవసరమైనప్పుడు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శక్తి యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే క్షణాల్లో సమీపంలోని పోలీసులకు సమాచారం చేరుతుందన్నారు. ఫోన్ లొకేషన్ ఆధారంగా 10 నిమిషాలలో పోలీసులు బాధితుల వద్దకు చేరుకొని వారికి భద్రత కల్పిస్తారన్నారు. దీనిలోని హ్యాండ్ షేక్ ఆప్షన్ ను ఇనేబుల్ చేసుకుంటే ఆపద సమయంలో ఫోన్ ను షేక్ చేస్తే చాలు దగ్గరలోని పోలీసులకు సమాచారం వెళుతుందన్నారు. అత్యవసర సమయంలో మహిళల రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు.

## పంగులూరు సికెఎస్ ఫౌండేషన్‌కు నంది పురస్కారం



పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు గ్రామంలోని సికెఎస్ ఫౌండేషన్ సమాజానికి చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను అభినందిస్తూ ఫిలంత్రోఫిక్ సౌజన్యంతో ఉగాది నంది పురస్కారం అందించారు. రాజమండ్రిలో నిర్వహించిన నంది అవార్డు కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ మంత్రులు కందుల దుర్గేష్ చేతుల మీదుగా సి.కే.ఎస్ ఫౌండేషన్ వారికి నంది అవార్డు అందించారు. సి కె ఎస్ ఫౌండేషన్ డైరెక్టర్ గారైన చందవరం షడ్రక్ బాబుకి 2025 నంది అవార్డు పురస్కారాన్ని అందుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగు రెండు రాష్ట్రాల నుంచి 25 మందికి మాత్రమే ఈ సేవ నంది అవార్డు పురస్కారాన్ని అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు చేతుల మీదుగా అవార్డును అందుకోవడం చాలా ఆనందంగా ఉందని డైరెక్టర్ షడ్రక్ బాబు అన్నారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేయడానికి ఈ అవార్డు ప్రోత్సాహకరంగా ఉంటుందని షడ్రక్ బాబు అన్నారు. పంగులూరు గ్రామ నివాసి నంది అవార్డు అందుకోవడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# కొలతల్లో వ్యత్యాసాలు వస్తే చర్యలు తప్పవు: పిడి జోసఫ్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మహాత్మగాంధీ ఉపాధి హామీ ద్వారా ఆర్ డబ్ల్యూ ఎస్ లో 7లక్షల నిధులకు జరిగిన పనుల రిజిస్టర్అప్పగించలేదు మొక్కలు ప్లాంటింగ్, కొలతల్లో తేడాలు అధికం తర్లుపాడు మండల కేంద్రమైన తర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ 2023-2024లో భాగంగా సామాజిక తనిఖీ నిర్వహించారు. జిల్లా డ్వామా పిడి జోసఫ్ సామాజిక తనిఖీ నిర్వహించగా మండలంలోని అన్ని గ్రామాల్లోచెన్నారెడ్డి పల్లి, పోతలపాడు, తర్లుపాడు, మీర్జాపేట, గొల్లపల్లి, తాడివారిపల్లి, సీతానాగులవరం, తుమ్మలచెరువు, గానుగపెంట, రాగసముద్రం, కలుజువ్వలపాడు, మస్టర్‌లో దిద్దులతో కూడిన బిల్లులు, మస్టర్‌లలో సంతకం లేకుండా బిల్లులు జరిగాయని వెల్లడించారు. మండలంలో 6 కోట్ల 63 లక్షల పనులు జరుగగా 64 లక్షల వ్యత్యాసం వచ్చిందని సామాజిక తనిఖీ పిడి జోసఫ్ వెల్లడించారు. రైతులు నాటిన మొక్కలు నీరు లేక ఎండినట్లయితే టెక్నికల్ అధికారి రిపోర్ట్ అందజేయాలనీ లేకుంటే 6లక్షలు రికవరీ కట్టాలని తెలిపారు. వసుధకు వందనం, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటిన మొక్కలు చనిపోతే వాటిని రీ ప్లేస్ చేయాలనీ, జరిగిన చిన్న చిన్న పొరపాట్లకు 59వేలు ఫైన్ విధించినట్లు సామాజిక తనిఖీలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ మూర్తి, ఎంపీడిఓ చక్రపాని ప్రసాద్, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతికి శుభం కార్డు పలికిన కూటమి ప్రభుత్వం

బాపట్ల, మేజర్‌న్యూస్: అవినీతిని రూపుమాపి పారదర్శక పాలనను ప్రజలకు అందించాలని సదుద్దేశంతో ఎప్పటికప్పుడు కూటమి నేతలు సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారు. దానిలో భాగంగా లబ్ధిదారులు ముందుగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వెళ్లకుండా, ఆన్ లైన్ ద్వారా ఇంటి వద్ద నుండి సరైన ఆధారాలతో కూడిన డాక్యుమెంట్లు ఉంటే స్లాట్ బుక్ చేసుకొని ఆన్ లైన్ ద్వారా సకాలంలో రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని ప్రభుత్వం భావిస్తుంది. బాపట్ల జిల్లాలో 12 సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉన్నప్పటికీ స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి బాపట్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో శు క్రవారం ఉదయం జిల్లా రిజిస్టర్ జి సాయి తేజ శ్రీకారం చుట్టారు.బాపట్ల జిల్లాలో బాపట్ల, చీరాల, అద్దంకి, భట్టిప్రోలు, మంతెనవారిపాలెం, మార్టూరు, చెరుకుపల్లి, పర్చూరు, ఇంకొల్లు, రేపల్లె ,కొల్లూరు, అమృతలూరు ప్రాంతాలలో మొత్తం 12 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కొనసాగుతున్నాయి . జిల్లాలో జిల్లా కేంద్రంలోని బాపట్ల సభ రిజిస్టర్ కార్యాలయంలో మాత్రమే శుక్రవారం నుండి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్



విధానాన్ని ప్రారంభించారు జిల్లాలోని మిగిలిన 11 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఈ నెలాఖరు నాటికి స్లాట్ బుకింగ్ సౌకర్యం వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర రిజిస్ట్రేషన్ల మరియు స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించారు. ప్రజలకు సభ రిజిస్ట్రేషన్ ల ద్వారా ఎటువంటి అదనపు ఇబ్బందులు చోటు చేసుకోకుండా పారదర్శకంగా ఉండేలా ఆన్ లైన్ స్లాట్ బుకింగ్ సౌకర్యాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ సౌకర్యం వలన ఇతర ప్రాంతాలకు వెళ్లి కార్యాల యాల్లో గంటల తరబడి వేచి ఉండే ఇబ్బంది తొలగిపోతుంది. ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న సమయానికి కొనుగోలు దారుడు, అమ్మకందారుడు వెళ్తే తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగు స్తుంది. కొన్ని డాక్యుమెంట్లకు లబ్ధిదారులతో ప్రమేయం లేకుండా ఆన్లైన్లోనే పూర్తిగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుంది. సుదూర ప్రాంతాల నుండి రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్దకు వచ్చి గంటల తరబడి రోజుల తరబడి సర్వర్ సమస్య, ఇతర సమస్యలతో లబ్ధిదారులు వేచి ఉండే సమస్యకు స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్ ద్వారా పరిష్కారం లభిస్తుంది. స్థానికంగా డాక్యుమెంట్ రైటర్ల పేరుతో ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద దళారులు లబ్ధిదారులకు తలనొప్పిగా మారారు. వారందరి నుండి ప్రజలను రక్షించాలని ఆలోచనతో సర్వే నెంబర్లు, ఇంటి నెంబర్ల వారీగా మార్కెట్ వాల్యూను ఆన్లైన్లో చూసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కలగజేసింది. అదే సమయంలో ఆన్లైన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని అన్ని డాక్యుమెంట్లు లను సమకూర్చుకుంటే, తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి పంపేలా ప్రభుత్వం నూతన ప్రణాళికను రూపొందించింది .దీనికి తోడు దొంగ రిజిస్ట్రేషన్లు, తప్పుడు రిజిస్ట్రేషన్లు నిలువరించేందుకు ఈ ప్రక్రియ దోహదపడుతుందని ప్రభుత్వం ప్రకటిస్తుంది. నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ తో బాపట్ల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ సౌకర్యం గురించి వివరాలు తెలిపారు జిల్లా రిజిస్టర్ జి సాయి తేజ. బాపట్ల జిల్లాలో 12 సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉన్నప్పటికీ ,డి ఆర్ కె టచ్ ఉన్న బాపట్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మాత్రమే శుక్రవారం స్లాట్ బుకింగ్ సౌకర్యాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. బాపట్ల జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో 67 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయని అన్నారు .ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో బాపట్ల జిల్లాలో రిజిస్ట్రేషన్ ల ద్వారా రూ 241 కోట్లు సమకూర్చాలని లక్ష్యం పెట్టుకోగా ,రూ 201 కోట్లు లక్ష్యాన్ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానం ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని సమయం కలిసి వస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని త్వరితగతిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. జిల్లాలో జరిగిన.. జరుగుతున్న ..తప్పుడు రిజిస్ట్రేషన్ లపై ఉదాహరణకు శ్రీనివాస్ నగర్ లోని తొమ్మిది సెంట్లు తెదేపా కార్యాలయం సంబంధించి స్థలాన్ని గతంలో కబ్జా చేసి ఉన్నారు వాటిపై ప్రశ్నించగా అది తమ పరిధి కాదని జిల్లా రిజిస్టర్ జి సాయి తేజ స్పష్టం చేశారు.

# సర్పంచ్ తోకల బాలకృష్ణకు దద్దాల నివాళి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ఇమ్మడిచెరువు గ్రామం వైసీపీ సర్పంచ్ తోకల బాలకృష్ణ నిన్న బెంగళూరులో ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన విషయం విదితమే. ఈ విష యం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ వైసీపీ మండల నాయకులతో కలిసి శుక్రవారం తోకల బాలకృష్ణ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మృతికి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆత్మహత్యకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాలకృష్ణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు, జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంక టరెడ్డి,రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కటికల వెంకట రత్నం, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, ఎర్రబో యిన నాగూర్ యాదవ్, కాకర్ల వెంకటేశ్వర్లు, పోల్లా సుబ్రహ్మణ్యం, ఆవుల తిరుపతిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల



రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు గూడూరి అనిల్ బాబు,సర్పంచ్ లు తాతపూడి సురేష్ బాబు, గోన జేమ్స్,రామన భాస్కర్ రెడ్డి,ఎంపీటీసీ గురవయ్య,కుప్పనబోయిన వెంకటరామ య్య, నాని సర్పంచ్ గోడి నారాయణ రెడ్డి, తమ్మినేని శివరామిరెడ్డి, రాయల్ల బ్రదర్స్, మర్రి వెంకట నారాయణ, కారుమంచి బాలసిద్ద య్య, కొల్లిబోయిన పెద గురవయ్య, కేసరి వెంకటరెడ్డి, చిన్న పీరయ్య, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఆసుపత్రి ఆవరణలో సైకిల్ స్టాండ్, క్యాంటీన్ నిర్మూలన



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల ఆవరణలో ఉన్న సైకిల్ స్టాండ్, క్యాంటీన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను నిర్మూలన చేసి సీలు వేసిన ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె సిద్ధార్థ. బాపట్ల ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ ఏకగ్రీవ తీర్మానం మేరకు లీజు అగ్రిమెంట్ పూర్తయినందున క్యాంటీన్, సైకిల్ స్టాండ్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ భవనం స్థానంలో ట్రామా కేర్ యూనిట్ మంజూరు కొరకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించి ఉన్నారు. పరిశీలనలో ఉన్నాయి. లీజు గడువు డిసెంబర్ 2024 3వ తేదీ పూర్తయినందున ఖాళీ చేయమన్న చేయకుండా కోర్టుని ఆశ్రయించారు లీజు దారుడు నర్రావుల వెంకట్రావు. కోర్టు వారు అడ్వాన్స్ రుసుము ఉన్నందున మూడు నెలల పాటు నడుపుకొని అడ్వాన్సు 15000 ఇప్పటి అద్దె రుసుము మూడు నెలలు కి సంబంధించిన 45000 అదనపు రుసుము చెల్లించి వైదొలగాలని ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. 2025 ఏప్రిల్ మూడవ తారీకున పూర్తయినందున కోర్టు వారు ఇచ్చిన తీర్పు ఆదేశాల మేరకు ఆసుపత్రి సూపర్నెంట్ సిద్ధార్థ పోలీసుల సమక్షంలో ఖాళీ చేయించి సీలు వేశారు.

# అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలి: ఎంపిపి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లాలి అర్హులైన లబ్ధిదారులకు పార్టీలకతంగా సంక్షేమ పథకాలు అందజేయాలని ఎంపీపీ దెందుకూరు సీతారామరాజు అధికారులను కోరారు. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ దెందు కూరు సీతారామరాజు అధ్యక్షన నిర్వహించారు తాసిల్దార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రేషన్ కార్డులు దారులకు త్వరలో నూతనంగా స్మార్ట్ కార్డులు ఇవ్వడం అందజేయడం జరుగుతుందని చందోలు సాంగు పాలెం కోడూరు గ్రామాల్లోని సచివాలయం వద్ద ఆధార్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని మండల ప్రజలు ఆధార్ కార్డులో మార్పు చేర్పులు ఏమైనా ఉంటే సరి చేసుకోవచ్చని తెలిపారు రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేసి పరిష్కరించుకోవాల



న్నారు ఈఓపిఆర్డి ఎలీషా బాబు మాట్లాడుతూ పిట్టలవానిపాలెం మండలంలోని 14 గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఈ వేసవికాలం లో మంచినీరు సరఫరా గ్రామ ప్రజలకు తెలిసేలా టైమ్ ప్రాకారం సరఫరా చెయాలి గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా పంచాయతీ కార్యదర్శిలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎంపీపీ దెందుకూరు సీతారామరాజు మాట్లాడుతూ మండలంలో వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండటం లేదని రైతులు పండించిన పంటలకు గిట్టుబాట్లు ధర లేకుండా పోయిందని రైతుల వద్ద నుండి వరి ధాన్యం మినుములు కొనుగోలు చేయాలని ప్రభుత్వ పథకాలు ఎన్ని ప్రవేశపెట్టినప్పటికీ ప్రజలకు రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని మాట్లాడారు కోమలి గ్రామ సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ సర్వే ఒక కుటుంబంలో ఐదుగురు వ్యక్తులు ఉంటే ఒక వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయాలంటే కనీసం 50,000 ఖర్చు అవుతుందని రిజిస్ట్రేషన్ ఫీజు తగ్గించాలని తెలిపారు. చందోలు ఎంపీటీసీ చల్లపల్లి విజయరాజు మాట్లాడుతూ చందోలు శివారులోని పెద్ద హరిజనవాడలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తూ దుర్గన్న వెదజిల్లుతుందని చెత్త సేకరించటం లేదని చందోలు పంచాయతీ కార్యదర్శి సుజాతని ప్రశ్నించారు. అల్లూరు ఎంపీటీసీ వాలి కృష్ణకుమారి మాట్లాడుతూ అల్లూరు రెడ్ల పాలెం లో తాగునీటి కుళాయిల ద్వారా చుక్కా నీరు కూడా రావటం లేదని పంచాయతీ కార్యదర్శి ఆట్ల పద్మావతిని ప్రశ్నించారు.పలుమార్లు పంచాయతీ అధికారులకు సమస్యను తెలియజేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని మంచినీటి చెరువులో బాతులు తిరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవనంవారిపాలెం ఎంపీటీసీ దొంతి రెడ్డి సింధు మాట్లాడుతూ భవనంవారిపాలెం పంచాయతీ పరిధిలో సిసి రోడ్లు నిర్మించారు కానీ అవి మూడు నాళ్ళ ముచ్చటగానే ఉన్నాయి సీసీ రోడ్ల నిర్మాణంలో క్వాలిటీ లేకుండా రోడ్లు వేసి ప్రారంభోత్సవాలు చేశారు కనీసం సైడ్ కి వాల్స్ కూడా నిర్మించకుండా ఇష్టం వచ్చిన ట్లు నిర్మించుకొని సిసి రోడ్లు రహదారులను చిందరవందరగా చేశారని మండిపడ్డారు. జడ్పిటిసి గోవా తోటి సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పని చేయాలని ఈరోజు ఈ ప్రభుత్వం ఉంటుంది రేపు ఇంకో ప్రభుత్వం రావచ్చని పార్టీలకు అతీతంగా అధికారులు పనిచేయాలని ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు వివిధ శాఖల అధికారులను ఎంపీటీసీ సభ్యులు గ్రామ సర్పంచులు ప్రశ్నల వర్షం కురిపించారు. అధికారులు కంగు తిన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో సత్యనారాయణ యువోపిఆర్డి ఎలిషా బాబు తాసిల్దార్ వెంకటేశ్వరరావు,వైస్ ఎంపీపీ చేబ్రోలు కృపానందం, వ్యవసాయ అధికారి సత్యానంద్ సుదర్శన్, ఎంపిటిసి సభ్యులు దొంతి రెడ్డి సింధు, వాలి కృష్ణకుమారి, చల్లపల్లి విజయరాజు, చేబ్రోలు రాహేలు, కత్తి కుమారి కాగిత శాంతి కుమారి, షేక్ కరీనా మునిస బేగం, సర్పంచులు మాధ వరావు, అనుష, ప్రసన్నరాజు, శ్యామల నాగిరెడ్డి,బోలగాని అరుణా కుమా రి, అశ్విని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపి మెడికల్ కౌన్సిల్ నెంబర్ స్వర్ణగీతకు శుభాకాంక్షలు తెలిపిన కన్వీనర్ కొండయ్య



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ స్వర్ణ గీతను శుక్రవారం స్థానిక గీతా నర్సింగ్ హొమ్‌లో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, పదవ వార్డ్ కన్వీనర్ జంగం కొండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం స్వర్ణ గీతకు శాలువా కప్పి సత్కరించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఉపన్యాస విజేత విజేష్‌రాజ్‌కు వైఎస్ షర్మిల అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇండియన్ యూత్ కాంగ్రెస్ నేతృత్వంలో పాట్నాలో నిర్వ హించబడిన యంగ్ ఇండియా కే బోల్ జాతీయస్థాయి డిబేట్, ఉపన్యాస పోటీల్లో విజేతలుగా నిలిచిన సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్, శ్రీకాకుళం జిల్లాకు చెందిన పేడాడ చంద్రశేఖర్ అజాద్‌లను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిలారెడ్డి శుక్ర వారం విజయవాడ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా విజేతలకు ఢిల్లీలో అందించనున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరువ చేయడంలో చురుకుగా వ్యవహరించాలని సూచించారు. తమ నైపుణ్యాన్ని గుర్తించి తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, ఇండియన్ యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ భాను చిబ్, ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జ్, ఐవైసీ జాయింట్ సెక్రటరీ మమతా నాగిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావులకు పాలపర్తి విజేష్‌రాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఏకేయూలో ఘనంగా సమతా దివస్ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అణగారిన వర్గాలకు సమానత్వం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి సర్గీయ బాబూ జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను పురష్కరించుకొని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు శుక్రవారం నిర్వహించిన సమతా దివస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఏ.కే.యూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ కే.వి.ఎన్ రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ ఆనాటి కాలంలో సమాజంలోని ప్రజలు అందరికీ సమానత్వం కోసం నిరంతరం ఆయన శ్రమించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్ రావు, ఏ.కే.యూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఆర్ అండ్ డి కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, డీన్ ప్రొఫెసర్ సోమ శేఖర, ఆంధ్రకేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్. విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జి డాక్టర్ ఆర్ శ్రీనివాస్, ఎం.ఎస్.డబ్ల్యూ విభాగం హెడ్ డాక్టర్ పిల్లి వెంకట రావు, ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగం అధ్యాపకుడు డాక్టర్ ఉబ్బా, బోధనేతర సిబ్బంది, స్కాలర్లు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రామతీర్థంలో గ్రానైట్ ఫ్యాక్టరీల ఓనర్స్ సమావేశం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామతీర్థంలోని విటిసి హాల్ జరిగిన సమావేశంలో నాలుగు గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ తరుపున భారీ ఎత్తున హాజరు కావటం జరిగింది. సమావేశంలో పలు తీర్మానాలకు ఆముదం తెలిపారు. వాటిలో కొత్తగా ఎవరు ఫ్యాక్టరీ లు కట్టకూడదు.. కార్పొరేట్ కంపెనీ వాళ్లు వచ్చి చిన్న కంపెనీలకు మనుగడు దెబ్బ తియ్యటం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు మైనింగ్ స్లాబ్ సిస్టమ్‌లో చేరి గవర్నమెంట్‌కి సహకరించవల సినదిగా కోరారు. గడిచిన 15 సంవత్సరాలలో 30 క్వారీలు, 200 కటింగ్ మిషన్‌లు ఉండేవి. ప్రస్తుతం 20 క్వారీలు, 800 కటింగ్ మిషన్ ఉన్నవి. కాబట్టి కొత్తగా ఫ్యాక్టరీలు కట్టడం వలన పాత ఫ్యాక్టరీ లు ఈ. ఎం. ఐ, కరెంటు బిల్ కట్టలేని పరిస్థితి ఉన్నారు. కావున కొత్త ఫ్యాక్టరీ లకు పర్మిషన్ ఇవ్వకూడదని కోరారు.

# రిజిస్టర్ భూములు అసైన్డ్ జాబితా నుంచి తొలగించాలి

**: జేసి ప్రఖర్‌జైన్‌తో సుజన్ మాదిగ**



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం కీర్తి వారి పాలెం లోని మర్రి.శ్రీనివాసరావుకు చెందిన రిజిస్ట్రేషన్ భూములను, అసైన్డ్ జాబితా నుండి తొలగించాలని శుక్రవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్‌కి ఎంఎస్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మ సుజన్ మాదిగ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ 870లో ఒకఎకరా 1.40 సెంట్లు రిజిస్టర్ భూమిని, 1934లో ప్రభుత్వం నుండి వేలం ద్వారా సంక్రమించిన భూమి మర్రి శ్రీనివాసరావు అనే రైతు కొనుగోలు ద్వారా సంక్రమించిందని, ఆ భూమి గత 80 సంవత్సరాలకు పైగా మూడు రిజిస్ట్రేషన్లు జరిగి రైతు ఆధీనంలో ఉన్న, రిజిస్టర్ భూమునీ అసైన్డ్ జాబితాలోకి చేర్చటం అధికారులు తప్పిదమని, దానికి రైతులను బలి చేయొద్దని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చీరాల తహసిల్దార్ రెవిన్యూ సమస్యలను పరిష్కరించకుండా, రైతులను కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని దీని ద్వారా రైతులు తీవ్ర ఇక్కట్ల గురవుతున్నారని జె.సి గారికి తెలియజేశారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ తక్షణమే దీనిపై విచారణ జరిపించి, రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పిఎస్ నాయకులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# అంటరానివారి శ్రేయస్సుకు జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబుజగ్జీవన్‌రామ్



బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం. ఏప్రిల్ 5వ తేదీ ఆయన జయంతి. ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన తండ్రి శోబీరామ్, తల్లి వసంతిదేవి. బీహార్‌లోని షాహాబాద్ (ఇప్పుడు భోజ్‌పూర్) జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో జన్మించారు. ఆయనకు అన్నయ్య సంత్ లాల్ తోపాటు ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. జగ్జీవన్ రామ్ అర్రా టౌన్ స్కూల్ నుండి మెట్రిక్యులేషన్ మొదటి విభాగంలో ఉత్తీర్ణుడయ్యాడు.

కుల ఆధారిత వివక్షను ఎదుర్కొంటున్నప్పటికీ, జగ్జీవన్‌రామ్ బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్ సైన్స్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసి, తరువాత కలకత్తా విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు. 1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారు. అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన జగ్జీవన్ రామ్ 1971 భారత-పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్‌రామ్ ఉత్సాహంగా పాల్గొనే వారు. సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్, అఖిల్ భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేశారు.

అలాగే.. 1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమ్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించారు. బ్రిటిష్ అధికారులపై అసమ్మతి చర్యలతో 1940లో అరెస్టయ్యారు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిది. దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు. 1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. 1940 నుంచి 1977 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అనుబంధ సభ్యునిగా.. 1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ప్రతినిధిగా కూడా పనిచేశాడు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు.

దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్‌రామ్ కీలకపాత్ర పోషించారు. అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు. కాంగ్రెస్(ఇందిరా) పార్టీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. 1936 నుంచి 1986 వరకు ఐదు దశాబ్దాలకుపైగా చట్ట సభ సభ్యుడిగా కొనసాగడం ప్రపంచ రికార్డు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు.

దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగానూ ఆయన రికార్డు సృష్టించారు. ఆయన కుమార్తె మీరా కుమార్ 2009 మరియు 2014 మధ్య లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారు. 1928లో మజ్దూర్ ర్యాలీలో జగ్జీవన్ రామ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టిలో పడ్డారు. దళిత హక్కుల కోసమే కాదు.. మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొనే వారు. తాను పాల్గొనడమే కాక అందరినీ చైతన్యపరిచే వారు. 1934లో భారీ భూకంపానికి బీహార్ అతలాకుతలమైతే సామాజికంగా సేవలందించి ఆర్తులను ఆదుకున్నారు.జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించేవారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ముందున్నారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘున ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారు. అజాతశత్రువుగా భారత రాజకీయ, సామాజిక రంగాల్లో వెలుగొందిన జగ్జీవన్‌రామ్ తన 78వ ఏట కన్నుమూశారు. బాబూజీ అని పిలిపించు కున్న ఆయన నడిచినబాట.. అనుసరించిన ఆద ర్శాలు.. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తు చేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది.